ANDHRA JYOTI. VIJAYAWADA. Regd, No. H 543

★★★ Telephone 4343

చందా రేట్లు

	ఏజెంట్ ద్వారా రు.పై.	పోస్టుద్వారా రు.
ఒక మాసానికి	4-62	5-34
మూడు మాసాలకు	13-86	16-02
ఆరు మాసాలకు	27-72	32-04
సంవత్సరానికి	55-44	64-08

సర్క్యులేషన్ మేనేజర్,
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

121903

ఆంధ్రజ్యోతి
సచిత్ర వార పత్రిక
★
మీ కుటుంబానికి ఉత్తమ కాలక్షేప సాధనం
వారం వారం తప్పక చదవండి
★
పేజీలు : 64 * వెల : 40 పైసలు

సంపుటి 11 :: సంచిక 304 | విజయవాడ, మే 8, 1971 శనివారం | 6 పేజీలు :: 15 పైసలు

"బంగ్లాదేశ్‌ను ఇప్పుడే గుర్తించడం సాధ్యపడదు"

ప్రతిపక్ష నాయకుల సమావేశంలో ప్రధాని ఇందిర ప్రకటన

"ఇందుకు కారణం చైనా, పాకిస్తాన్‌లు యుద్ధానికి తలపడగలవన్న భయంకాదు"

మిత్ర దేశాలతో సంప్రతింపులు జరుపుతున్నట్టు వివరణ

న్యూఢిల్లీ, మే 7—

బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని ఇండియా వెంటనే గుర్తించక పోవచ్చునని పార్లమెంట్‌లోని ప్రతిపక్ష నాయకులతో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి చెప్పారు.

ప్రతిపక్ష నాయకుల సమావేశంలో ప్రధాని ప్రసంగిస్తూ బంగ్లాదేశ్ గుర్తింపు సమస్యపై ఇండియా పెక్కు మిత్రరాజ్యాలతో సంప్రతింపులు జరుపుతున్నదని తెలియజేశారు. బంగ్లాదేశ్‌కు వెంటనే గుర్తింపునివ్వడానికి ఏదేశం సిద్ధంగా లేదని ఆమె చెప్పారు.

అందువల్ల ఇండియూహడా పరిణామాలను వేచిచూడాలని నిర్ణయించినట్టు ప్రధాని పేర్కొన్నారు.

బంగ్లాదేశ్‌ను గుర్తించడంలో జాప్యానికి కారణం చైనా పాకిస్తాన్‌లతో యుద్ధంవస్తుందని భయపడడం కాదని. అంతకుమించిన కారణాలు కలవని ప్రధాని చెప్పారు.

బంగ్లాదేశ్ గుర్తింపును గురించి ప్రధాని ప్రకటన చేయడం ఇదే ప్రథమం. బంగ్లాదేశ్‌ను వెంటనే గుర్తించాలని దేశంలోని పలు సంస్థలు చాలా కాలంగా కోరుతున్నాయి.

ఇటీవల జరిగిన సమావేశంలో ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ కర్నీసింగ్, ముస్లింలీగ్ అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ మినహా మిగిలిన ప్రతిపక్ష నాయకులందరూ బంగ్లాదేశ్‌ను వెంటనే గుర్తించాలని కోరారు.

ఇతరుల కోసం వేచిచూడడానికి బదులు ఈ విషయంలో ఇతర దేశాలకు ఇండియా మార్గదర్శకం కావాలని వారు కోరారు.

చారిత్రక, భౌగోళిక కారణాల దృష్ట్యా తూర్పు బెంగాల్ ప్రజల పట్ల ఇండియాకు ప్రత్యేక బాధ్యత కలదని వారు చెప్పారు.

అయితే డాక్టర్ కర్నీసింగ్ మాత్రం బంగ్లాదేశ్ గుర్తింపును వ్యతిరేకించారు. బంగ్లాదేశ్‌ను ఇండియా గుర్తించిన పక్షంలో కాశ్మీర్‌లో క్లిష్ట పరిస్థితులు ఎదురగలవని ఆయన అన్నారు.

బంగ్లాదేశ్‌ను గుర్తించడంవల్ల పెక్కు చిక్కులు తలెత్తగలవని మహమ్మద్ ఇస్మాయిల్ అన్నారు.

బంగ్లాదేశ్‌ను గుర్తించడంలో లాగల చిక్కులను జాగ్రత్తగా పరిశీలించిన అనంతరం నిర్ణయం గైకొనాలని డి.ఎం.కె. నాయకుడు శ్రీ మనోహరన్ చెప్పారు.

బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని గుర్తించడం భారత ప్రభుత్వానికి ఇష్టంలేదని జనసంఘ ప్రతినిధి వాదించినట్టు తెలుస్తున్నది. అయితే ఈ వాదనను ప్రధాని త్రోసిపుచ్చారు.

గుర్తింపు సమస్యపై ఇండియాలో పాకిస్తాన్ యుద్ధానికి తలపడడానికి భయపడబోమని ప్రధాని స్పష్టంచేశారు. సమస్యను సమగ్రంగా పరిశీలించకుండా ఎట్టి నిర్ణయం చేయకూడదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి చెప్పారు.

బంగ్లాదేశ్‌ను గుర్తించే సమస్య అలా వుంచి స్వాతంత్ర్య సమరం జరుపుతున్న తూర్పుబెంగాల్ ప్రజలకు అన్ని విధాల సహాయం చేయడానికి ఇండియా యత్నిస్తున్నదని. అయితే ఇది అంతర్జాతీయ సంప్రదాయాలకు అనుగుణంగా జరుగుతుందని ప్రధాని అన్నారు.

తూర్పు బెంగాల్‌లో పరిస్థితిని గురించి ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని పెత్రోవ పెట్టించడానికి పాకిస్తాన్ అబద్ధాలు ప్రచారం చేయడం దిగజారుడని ఆమె పేర్కొన్నారు.

ఇండియాలో కొన్ని ప్రాంతాలలో మత కలహాలను రెచ్చగొట్టడానికి పాకిస్తాన్ యత్నిస్తున్నదని ఆమె హెచ్చరించారు. అటి కలహాలు చెలరేగకుండా నిరోధించడానికి ప్రతిపక్షాలు సహకరించాలని ప్రధాని విజ్ఞప్తి చేశారు.

15 లక్షలమంది కొండిశీకులు

భారత దేశంలోకి 15 లక్షలమంది కొండిశీకులు వచ్చారని శ్రీమతి గాంధి చెప్పారు. వారిలో సగం మందికి శరణార్థి శిబిరాలు ఏర్పాటు చేసినట్లు, మిగిలినవారు ఆరుబయట వున్నట్టు ఆమె చెప్పారు.

వేలాది సంఖ్యలో కొండిశీకులు రావడం వల్ల రాగల సాంఘిక, ఆర్థిక పరిణామాలను ఇండియా గమనిస్తున్నదని ఆమె అన్నారు.

విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణ సింగ్ మాట్లాడుతూ, బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని గుర్తించరాదనే భారత ప్రభుత్వం నిర్ణయాన్ని

(మిగతా 3 వ పేజీలో)



వెస్ట్ ఇండీస్‌లో విజయయాత్రచేసి వచ్చిన ఇండియన్ క్రికెట్‌జట్టు కెప్టెన్ శ్రీ అజిత్ వాడేకర్, శ్రీ బిషన్‌సింగ్ బేడీ, శ్రీ సునీల్ గవాస్కర్‌లతో ప్రధాని శ్రీమతి ఇందిర

లోకం తీరు

"ఇంట్లో మీ అల్లరి భరించడం కష్టంగా వుంది. నా బటానీల బుట్ట ఖాళీ చేసేశారు. ఇప్పుడు ఎలా ?"

కరాచీ తాకిన లండన్ నుంచి విమానం రాక

బంగ్లాదేశ్ నిర్వాసితులకు సహాయం లేక

కలకత్తా, మే 7— మూడు బ్రిటిష్ సహాయక సంస్థలు (ఆక్స్‌ఫామ్, వారాన్ ఛాంట్, క్రిస్టియన్ ఎయిడ్) బంగ్లాదేశ్ శరణార్థులకు పంపిన సహాయంలో లండన్ నుంచి నేటి ఉదయం ఒక అద్దె విమానం ఇక్కడకు వచ్చింది.

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ అజయ్ కుమార్ ముఖర్జీకి ఆక్స్‌ఫామ్ సంస్థకు చెందిన బ్రిగేడియర్ బ్లాక్‌మాన్ సహాయాన్ని లాంఛనప్రాయంగా అందజేశారు.

50 వేల స్టెర్లింగులు విలువగల ఈ సహాయంలో అరవై గుడారాలు, 31 చక్కల టార్పాలిన్స్, నార్లు దున్నుల పాలపొడి, పిటమిన్ మాత్రలు వున్నాయి.

సహాయానికి కృతజ్ఞత తెలియజేస్తూ, ఇంతవరకు పశ్చిమ బెంగాల్‌ను ఎక్కువ 50 వేల మంది శరణార్థులు వచ్చారని ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌ముఖర్జీ ప్రకటించారు.

రాజ్యసభకు బిజూపట్నాయక్ ఎట్టకేలకు ఎన్నిక

భువనేశ్వర్, మే 7 — ఒరిస్సా నుంచి జరిగిన ఒక ఉప ఎన్నికలో ఉత్కళ కాంగ్రెసు నాయకుడు శ్రీ బిజూపట్నాయక్ రాజ్యసభకు ఎన్నికైనారు.

ఇటీవల మర్యంతరం ఏర్పడిన లోక్‌సభలో ఒరిస్సా అసెంబ్లీకి శ్రీ బంకా బిహారీదాస్ ఎన్నికైనందువల్ల ఉప ఎన్నిక అవసరమైంది.

హైదరాబాద్‌కు అబ్దుల్లా, అఫ్‌జల్‌బేగ్‌ల రాక

హైదరాబాద్, మే 7—ముస్లిమ్ సంస్థ అయిన మజిస్ ఎతిహాద్ ఉల్ ముస్లిమీన్ మిలాత్ ఆఫ్ సంస్థ అయిన రోజుల వ్యవధిన నిమిత్తం నేడు అబ్దుల్లా, కాశ్మీర్ ప్లెబిసైట్ ఫ్రంట్ నాయకుడు అఫ్‌జల్ బేగ్‌లు నేడు ఇక్కడికి వచ్చారు.

"నినాదాలు, ప్రదర్శనలు వైఖరిని మార్చలేవు"

రాష్ట్రం ఆర్థికస్థితి ఉద్యోగుల కోర్కెలను తీర్చగల విధంగాలేదని ప్రభుత్వం ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మే 7—

రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక స్తోమతు ఉద్యోగుల కోర్కెలను తీర్చగలస్థితిలో లేదన్న సత్యాన్ని ఏ నినాదాలు, ఊరేగింపులు, ప్రదర్శనలు మార్చలేవని రాష్ట్రప్రభుత్వం నేడు స్పష్టపరచింది.

నాలుగు పేజీల పత్రికా ప్రకటనలో ప్రభుత్వం ఆర్థికస్థితిని గురించి నాలుగువారాలుగా ఉద్యోగుల సమ్మెవల్ల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి వివరించారు.

ప్రభుత్వ ఆర్థికస్థితిని గుర్తించకుండా సమ్మెచేస్తున్న ఉద్యోగులు అనుగుణ్న కోరికలను ఆమోదించడానికి ప్రజలకాని, ప్రభుత్వంకాని ఏ మాత్రం సిద్ధంగా లేరని ఆ ప్రకటనలో హెచ్చరించారు.

ఉద్యోగుల కోర్కెలవల్ల ప్రతిపక్షపార్టీలు ఇచ్చిన పిలుపుకు గురించి ప్రస్తావించి ఇలా పేర్కొన్నారు.

"రాష్ట్రంలో కొన్ని రాజకీయ వర్గాలు రాష్ట్ర ఆర్థిక దుస్థితిని ఏ మాత్రం గమనించకుండా సమ్మె చేస్తున్న ఉద్యోగుల కోర్కెలను బలపరచడం మిక్కిలి దురదృష్టకరం."

ఏప్రిల్ 12 వ తేదీ నాడు సమ్మె ప్రారంభం కానుండగా చేసిన పత్రికా ప్రకటనలోని తమ వైఖరిని ప్రభుత్వం పునరుద్ఘాటించింది. రెండు సంవత్సరాలక్రితం వరకు రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు, పొరుగు రాష్ట్రాలలోని ఉద్యోగుల కంటె ఎక్కువ వేతనాలు పొందుతూ వచ్చారని పేర్కొన్నారు.

ప్రభుత్వ నిర్వహణ వ్యయంలో పెరుగుదల సాంఘిక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలులో నిష్ఠాన్ని తగ్గిస్తుందని పత్రికా ప్రకటనలో విశదపరచారు.

రాష్ట్రంలో ఎందరో చేతివృత్తులవారు సమాజానికి ఆత్యవసరసేవలుచేసి జీవనవృత్తి సంపాదించు కొనేవారు చాలమంది వున్నారు. వీరిలో అత్యధిక సంఖ్యాకుల ఆదాయం, మిక్కిలి తక్కువగా వేతనం వచ్చే ఉద్యోగి ఆదాయానికి సమానంగాకూడా లేదు. అని పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వోద్యోగులవల్ల ప్రభుత్వం పెక్కునాళ్లు సముచిత రీతిని ఉదారంగాకూడా వ్యవహరించిందని పేర్కొన్నారు.

ఉద్యోగుల ఊరేగింపు

ఇది ఇలా వుండగా నేటి సాయంత్రం ప్రభుత్వోద్యోగులు నిరసనోద్యమాలను దిక్కరించి పబ్లిక్ గార్డెన్స్ నుంచి సుల్తాన్‌బజార్‌లోని క్లాక్‌టవర్ వరకు ప్రశాంతమైన ఊరేగింపు జరిపారు. అక్కడ బహిరంగ సభజరిగింది.

అయితే మొదటి నుంచి ఏమాత్రం జోక్యం కలుగ జేసుకొనని పోలీసులు సుల్తాన్‌బజార్‌వద్ద రాష్ట్ర ఎన్. జి. ఓ. ల సంఘం కార్యదర్శి శ్రీ ఎ. లక్ష్మణమూర్తితో పాటు ఇరువురిని అరెస్టుచేశారు.

మరొక ఊరేగింపు చార్మినార్ నుంచి సమాధాన్ వరకు జరిగింది. ఈ ఊరేగింపు సందర్భంలో 20 మంది ఉద్యోగులను అరెస్టుచేశారు. ఈ ఊరేగింపుకు వైద్య ఉద్యోగుల సంఘం నాయకులు శ్రీ జంగయ్య అసియోషియేషన్ నాయకులు శ్రీ కె. బాలరాజ్ నాయకత్వం వహించారు.

50 మంది ఎం. పి.ల, లెజిస్లేటర్ల ధరణ

రాజమండ్రి, మే 7—ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అధికార నివాస భవనం ముందు వచ్చే తొమ్మిదిపార్టీల ప్రతిపక్షాలకు చెందిన 50 మంది పార్లమెంటు, అసెంబ్లీ, కౌన్సిల్ సభ్యులు ధరణలో పాల్గొనగలరని ప్రభుత్వ ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ మండలి కన్వీనర్ శ్రీ బి. వి. రామకృష్ణారావు నిన్న ఇక్కడ ప్రకటించారు.

శ్రీ రామకృష్ణారావు నిన్న ఇక్కడ సమ్మె చేస్తున్న ప్రభుత్వోద్యోగులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, ప్రస్తుతం ఉద్యోగులు ప్రదర్శిస్తున్న సమైక్యతను కాపాడుకొని, సమ్మెను కొనసాగించాలని కోరారు.

బంగ్లావీరుల అధీనంలో 65 వేల గ్రామాలు

పాక్ సైన్యం చేతులలో కొలది పట్టణాలు వున్నాయని విద్యార్థి నాయకుని ప్రకటన

జైపూర్, మే 7—

బంగ్లాదేశ్‌లోని మొత్తం 65 వేల గ్రామాలు నేడు బంగ్లా విముక్తి సేనల క్రిందనే వున్నాయని, కాగా పాకిస్తాన్ సేనల అధీనంలోవున్న కొలది కంటోన్మెంటు పట్టణాలు మాత్రమేనని బంగ్లా విద్యార్థి నాయకుడు శ్రీ సర్దార్ సాదిక్ నేడిక్కడ పత్రికలవారికి తెలిపారు.

శ్రీ సాదిక్ జెస్సోరి సెంట్రల్ జైల్‌లో వుండగా, ఆయనను విమోచన సేనలు విడుదల చేశాయి. యిప్పుడు శ్రీ సాదిక్ బంగ్లాదేశ్‌కు అనుకూలంగా ప్రజాభిప్రాయాన్ని సమీకరించేందుకు ఇక్కడకు వచ్చాడు.

తమను భారత ప్రభుత్వం గుర్తించగలదని బంగ్లా ప్రభుత్వంలో ప్రజలు ఆశించారని, బంగ్లా స్వాతంత్ర్య యోధుల పోరాటానికి అయుధాలు, మందుగుండు సామగ్రినప్పగించి, పాకిస్తానీ సైన్యాన్ని దేశంనుంచి తరిమికొట్టేందుకు సహాయ పడగలరని ఆశించారని శ్రీ సాదిక్ చెప్పారు.

బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని గుర్తించే సమస్యపై భారత ప్రజల, ప్రభుత్వం ఆలోచన ఒకే విధంగా వున్నదని అనుకుంటున్నానని చెబుతూ ఆయన ఇలా అన్నారు:

"గుర్తించండి. గుర్తించక పొండి— మా విమోచన పోరాటం ముందుకే సాగుతుంది" అని శ్రీ సాదిక్ ప్రకటించారు.

ఇప్పటివరకు పాకిస్తానీ సైన్యంతో జరిగిన పోరాటంలో మొత్తం పది లక్షల మంది ప్రజలు హతులైనారని. మరొక అయిదు లక్షల మంది గాయపడినారని ఆయన తెలిపారు.

శ్రీ సాదిక్ బుల్నా కళాశాలలో డిగ్రీ తరగతి మూడవ సంవత్సరం విద్యార్థి.

చట్టవిరుద్ధమైన సమావేశం జరిపాడన్న ఆరోపణపై గత జనవరిలో అధికారులు ఈయనకు జైలుశిక్ష విధించారు. ఈయన తూర్పు బెంగాల్ విద్యార్థి లీగ్ జిల్లా పబ్లిసిటీ సెక్రటరీగా వుంటున్నారు.

విద్యార్థి లీగ్ సభ్యత్వం 140 కళాశాలలో దీనికి ప్రాతినిధ్యంవుంది. అవామి లీగ్‌కు కూడా ఇది సలహాలు ఇస్తూ వుంటుంది.

జనరల్ యాహ్యాఖాన్ "పంజాబీ సైనిక నిరంకుశాధికారుల చేతులలో కీలుబొమ్మ" అని శ్రీ సాదిక్ అన్నారు.

శ్రీ సాదిక్ ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ఇక మీదట బంగ్లాదేశ్ నుంచి భారత దేశానికి కొండిశీకులు రాబోరని చెప్పారు.

చిటగాంగ్ జిల్లాలోని మాంగ్ తెగవారు పాకిస్తానీ సైన్యం కాల్పులు సాగిస్తున్నట్లు తెగల నాయకుడు, బౌద్ధ గురువైన ప్రసన్న సదన్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఈయన భారత రాష్ట్రపతి శ్రీ గిరికి ప్రధాని శ్రీమతి ఇందిరకు టెలిగ్రామలు యిస్తూ, శరణు పొందిన మిగతా తెగవారు పాక్ సైన్యం తమ భూభాగాన్ని ఆక్రమించినదని తెలిపారు.

కర్కశదాహం

కతగాత్రులైన పాకిస్తానీ సైనికులకు చికిత్స ఏమిత్తం కుష్టియా వద్ద రక్షణ పిందుకున్న పలితంగా సోంటా, కమబ్బార్ గ్రామాలకు చెందిన 35 మంది యువకులు చనిపోయినట్లు కృష్ణనగర్‌కు అందిన వార్తలు తెలుపుతున్నాయి.

అవామీలీగ్ పార్లమెంటు సభ్యుల హత్య

బంగ్లా స్వాతంత్ర్య యోధులపై జరిపిన దాడిలో పశ్చిమ పాకిస్తానీ సైన్యం జాతీయ శాసనసభలో అవామీలీగ్ సభ్యులు ఆనేక మందిని కాల్చి చంపినట్లు ప్రభుత్వం అధ్వర్యానివున్న పాకిస్తాన్ ఆబ్జర్వేటర్ ప్రెస్ ఒప్పుకొన్నది.

ఇలా హతులైన వారిలో పార్లమెంటు సభ్యులైన అజ్లాల్ హుస్సేన్, అల్లాఉద్దీన్, రాష్ట్ర శాసనసభ సభ్యులైన అమినుద్దీన్, ఎ. ఎ. ఎం. మీర్జా ఉదీకూడా వున్నారు.

అవామీలీగ్‌లో సంబంధం గల పాక్ నాయకుని గృహ నిర్బంధం

కరాచీ, మే 7—పాకిస్తాన్ సైనిక పాలకులు నిషేధించిన అవామీలీగ్ పార్టీతోసన్నిహిత సంబంధాలు గల ఒక పశ్చిమ పాకిస్తాన్ నాయకుణ్ణి కరాచీకి 170 కిలోమీటర్ల దూరంలో వున్న ఆయన గృహంలో నిర్బంధించినట్లు పాకిస్తాన్ ఆబ్సర్వేటర్ ప్రెస్ నిన్న ప్రకటించింది.

సింధ్ యూత్ ఫ్రంట్ ప్రెసిడెంట్ శ్రీ జి.ఎం. సయీద్‌ను నాన్ అనే గ్రామంలో స్వగృహంలో హ్యూర్ లా నిర్బంధించినట్లు చెప్పింది. అంతకన్న ఆ వార్తాసంస్థ వివరాలు తెలుపలేదు.

ఆంతరంగిక భద్రతను కాపాడడానికి ఆర్డినెన్సు

రాష్ట్రపతి సంతకం చేసినట్టు అధికార ప్రకటన

బెంగుళూరు, మే 7—

ఆంతరంగిక భద్రత కాపాడడానికి ఉద్దేశించిన ఆర్డినెన్సుపై రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేటి ఉదయం 11-45 గంటలకు సంతకం చేసినట్టు అధికార రీత్యా ప్రకటించారు.

కెమ్మన్‌గుండి వేసవి విశ్రాంతి కేంద్రం నుంచి తిరిగిరాగానే ఆ ఆర్డినెన్స్‌పై రాష్ట్రపతి సంతకం చేశారు.

ఈ ఆర్డినెన్సు జమ్మూ-కాశ్మీర్-మినహా మొత్తం దేశానికి వర్తిస్తుంది. ఈ ఆర్డినెన్సులో నిబంధనలు ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం నిబంధనల కంటె కఠినంగా వుండగలరని ఆయన తెలిపారు.

భారతీయులు కానివారిని విదేశాలకు పంపడం ఎంతకాలం నిర్బంధంలో వుంచడానికి ఈ కొత్త ఆర్డినెన్సు వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం లభిస్తుంది.

కాందిశీకుల మీద గులో తూర్పు పాకిస్తాన్ నుంచి గూఢచారులు ఇండియాలో ప్రవేశించకుండా నిరోధించే నిమిత్తం ఈ ఆర్డినెన్సు అవసరమని ప్రభుత్వం అభిప్రాయపడినట్టు తెలుస్తుంది.

"ఆంతరంగిక భద్రతా నిర్వహణ ఆర్డినెన్సు 1971" అని పిలువబడే ఈ ఆర్డినెన్సు వెంటనే అమలులోనికి వస్తుంది. జమ్మూ-కాశ్మీర్ తప్ప మిగిలిన అంతటికి వర్తిస్తుంది.

ప్రస్తుతం పార్లమెంటు సమావేశం లేనప్పటికీ, దేశంలో ప్రస్తుతం వున్న పరిస్థితులు ఆర్డినెన్సు అవసరాన్ని సూచిస్తున్నాయని రాష్ట్రపతి సంతృప్తిచెందారని రిజిస్ట్రార్ విడుదల చేసిన పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రధాని సమర్థన

న్యూఢిల్లీ, మే 7— తూర్పు బెంగాల్ నుంచి అక్రమంగా శరణార్థులు వస్తూవుండడం వల్ల ఏర్పడిన ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా దేశభద్రతా పరంగా ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాన్ని పునరుద్ధరించడానికి ప్రభుత్వం చేసిన చర్య సమర్థనీయం మైనదేనని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి చెప్పారు.

ప్రతిపక్ష నాయకుల సమావేశంలో ప్రసంగిస్తూ, గూఢచారుల సమస్యను పరిష్కరించడానికి ఇంతకంటె మంచి చట్టం లేదని ఆమె అన్నారు. ప్రతిపక్ష నాయకులలో కొందరు ప్రివెంటివ్ డిటెన్షన్ ఆర్డినెన్సును వ్యతిరేకించారు.

దేశ భద్రత విషయంలో ఏ మాత్రం అశ్రద్ధ పనికిరాదని ఆమె హెచ్చరించారు.

ఉష్ణోగ్రత

విజయవాడ, మే 7—
విజయవాడలో నేటి గరిష్ఠ ఉష్ణోగ్రత 103 పారన్‌హైట్ డిగ్రీలు

హైదరాబాద్, మే 7—
హైదరాబాద్‌లో నేటి గరిష్ఠ ఉష్ణోగ్రత 105 పారన్‌హైట్ డిగ్రీలు.

ANDHRA JYOTHI
(Daily)
ANNOUNCEMENT
Advertisement Rate Increase with effect from 1—6—71

The recent increase in the cost of newsprint, printing material, transport charges and the very much enhanced wage bill, contributing to an enormous increase in the cost of production, is making it most uneconomical for us to continue the existing advertisement rates We have therefore, been compelled to increase our advertisement rates with effect from 1—6—71

The revised rates are as under :
Casual Rs. 5-50 per col cm. plus 10% Surcharge
Contract Rs. 4-25 per col. cm. plus 10% ,,
(over 250 cm for one year)

Existing contracts will run their full course at the pre-revised rates only, but new contracts will be accepted at the revised rates, except where an insertion appears before 31st May, 1971.

We request all the Advertising Agencies and Advertisers to extend their full co-operation by accepting our new rates.

Busines Manager.

1971 మే 8 శనివారం
శ్రీ విరోధికృతునామ సంవత్సర వైశాఖ శుద్ధ త్రయోదశి
త్రయోదశి: మ॥ 1—55 చిత్త: రా॥ 3—48
వర్జ్యం: ఉ॥ 10—09 నుంచి 11—55 వరకు

1971 మే 9 ఆదివారం
శ్రీ విరోధికృతునామ సంవత్సర వైశాఖ శుద్ధ చతుర్దశి
చతుర్దశి: మ॥ 3—37 స్వాతి: పూర్తి
వర్జ్యం: ఉ॥ 4—53 నుంచి 12—37 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

సుప్రీంకోర్టు తీర్పు

మాతృ భాషపట్ల అభిమానం సహజమే, సమర్థనీయమే. కాని, అది అన్యభాషల పట్ల అసహనంగా పరిణమించరాదు.

మాతృభాష అభివృద్ధిని కోరడం, అందుకు కృషిచేయడం సముచితమే కాని, అదే సమయంలో అన్యభాషలను అణగద్రొక్కడానికి ప్రయత్నం జరగరాదు.

మొన్న సుప్రీంకోర్టు కాన్‌స్టిట్యూషన్‌బెంచి ఇచ్చిన తీర్పు ఈ విషయాన్నే ఉద్ఘాటిస్తున్నది.

పంజాబీ యూనివర్శిటీ పంజాబీని తన అనుబంధ కళాశాలలలో ఏకైక బోధనాభాషగా చేస్తూ ఉత్తర్వు జారీచేసింది. అయితే పంజాబులో పంజాబీలే కాక, హిందీ మాతృభాషగా గల ప్రజలు కూడా వున్నారు. వారు అల్ప సంఖ్యాకులైన "దోషానికి" తమ మాతృభాషలో గాని, తమకు ఇష్టంవచ్చిన మరొక భాషలో గాని విద్యాభ్యాసం చేయడానికి పై ఉత్తర్వువల్ల అవకాశంలేకుండా పోతున్నది. ఇది రాజ్యాంగానికి విరుద్ధమైన ఉత్తర్వుగా ఇప్పుడు సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. అంటే దేశంలోని ఏ యూనివర్శిటీ ఏ ఒక ప్రాంతీయ భాషను విద్యాబోధనకుగాని, పరీక్ష నిమిత్తంగాని ఏకైక భాషగా నిర్ణయించడానికి వీలులేదని దీని అర్థం.

ఇప్పుడు దేశంలో అన్ని రాష్ట్రాలు భాషాప్రాతిపదికపై ఏర్పడినట్టివే అయినప్పటికి, ప్రతి రాష్ట్రంలోను అల్పసంఖ్యాక భాషావర్గాల వారున్నారు. తమతమ మాతృభాషలలో విద్యాభ్యాసం చేయడానికి వారికి గల హక్కును రాజ్యాంగం గుర్తించింది. అందువల్ల ఏ యూనివర్శిటీ అయినా, ఏదో ఒక ప్రాంతీయ భాషనే ఏకైక బోధనాభాషగా నిర్ణయించడం రాజ్యాంగ రీత్యా చెల్లనేరదు. ఈ విషయాన్ని సుప్రీంకోర్టు ఇప్పుడు పునరుద్ఘాటించినందున సంకుచిత భాషాభిమానంతో వ్యవహరిస్తున్న రాష్ట్రాలు ఇకపై తమ తప్పును సరిదిద్దుకోగలవనే ఆశించవచ్చు.

సుప్రీంకోర్టు తీర్పు అల్ప సంఖ్యాక భాషావర్గాలవారి హక్కులను పరిరక్షించడమే కాదు; బోధనా భాష విషయంలో సంకుచిత దృక్పథాన్ని అది ఖండిస్తున్నందున అన్ని భాషావర్గాలవారికి అది మహోపకారం చేసినట్టు అవుతున్నది ఒక వేళ ఒక యూనివర్శిటీ ప్రాంతంలో అల్పసంఖ్యాక భాషావర్గాల సమస్య లేకపోయినప్పటికి, అధిక సంఖ్యాకులపైన కూడా ఏకైక బోధనాభాషను రుద్దడం చెల్లనెరదని సుప్రీంకోర్టు తీర్పు స్పష్టం చేస్తున్నది.

ఇటీవల తమిళనాడు ప్రభుత్వం తన కళాశాలలలో తమిళాన్ని ఏకైక బోధనా భాషగా చేయడానికి యత్నించింది అయితే, విద్యార్థుల ఆందోళన కారణంగా ఆ ప్రయత్నాన్ని విరమించుకొన్నది అదేవిధంగా ఆంధ్రప్రదేశ్‌లోని యూనివర్శిటీలలో వచ్చే సంవత్సరం నుంచి డిగ్రీ తరగతులలో తెలుగును విద్యాబోధన భాషగా ప్రవేశపెట్టాలన్న ప్రతిపాదన వున్నది. ప్రస్తుతానికి తెలుగును ఏకైక భాషగా ప్రవేశపెట్టడాన్ని విరమించినా, క్రమంగా అలా జరగగల ప్రమాదం వున్నది. ఇప్పుడు సుప్రీంకోర్టు తీర్పు ఫలితంగా అటువంటి ప్రమాదం తప్పిపోతుంది.

తెలుగులోగాని, మరొక ప్రాంతీయ భాషలోగాని ఉన్నత విద్యను బోధించడం సముచితమే కాచ్చు. కాని, దాన్ని నిర్బంధం చేసే హక్కు మాత్రం ఎవరికీలేదు. హక్కు విషయం అటుంచి అది విద్యార్థుల ప్రయోజనాల దృష్ట్యా వాంఛనీయం కూడా కాదు. ఇతివరకు ఉన్నత విద్యలో బోధనాభాషగా ఇంగ్లీషు ఉపయోగపడుతున్నది. ఇందువల్ల ఒక రాష్ట్రంలోని విద్యార్థులు మరొక రాష్ట్రంలో విద్యను కొనసాగించడానికిగాని, అన్యదేశాలకు వెళ్ళి ఉన్నత విద్యాభ్యాసం చేయడానికిగాని వీలు కలుగుతున్నది కేవలం ప్రాంతీయ భాషలలో విద్యాభ్యాసం చేసినట్లయితే ఆ అవకాశం నిర్బంధించడంవల్ల అటువంటి విద్యార్థులకు అన్యాయం జరుగుతుంది. అందువల్ల ఆయా యూనివర్శిటీలు ప్రాంతీయ భాషలలో విద్యాబోధన సాగించడానికి నిశ్చయించినప్పటికి, దాన్ని నిర్బంధం చేయడం తగదు ఇంగ్లీషులో విద్యాభ్యాసం చేయగోరే వారికి అట్టి అవకాశం కల్పించడం యూనివర్శిటీల కర్తవ్యం. ఈ కర్తవ్య నిర్వహణకు సుప్రీంకోర్టు మొన్న ఇచ్చిన తీర్పు దోహదకరం కాగలదు.

తూర్పు బెంగాల్‌లో నిమిషానికి 65 వేల వంతున దోపిడి

పాకిస్తాన్ 23 ఏళ్ళనుంచి సాగిస్తున్నదట

జైపూర్, మే 7—తూర్పు బెంగాల్‌లో పాకిస్తాని ప్రభుత్వం నిమిషానికి 65 వేల రూపాయల వంతున దోపిడి సాగిస్తున్నదని బంగ్లాదేశ్ విద్యార్థి నాయకుడు శ్రీ సఫర్ సిద్దికి అన్నాడు.

జెస్సోర్ జైలునుంచి ముక్తిపొంది అయనను విడుదలచేసింది.

ఈ తీరున దోపిడి తూర్పు బెంగాల్‌లో కడచిన 23 సంవత్సరాల నుంచి సాగుతున్నదని ఆయన అన్నాడు.

కార్మికులకు సహాయక సంస్థ విజ్ఞప్తి

బెంగుళూరు, మే 7— కార్మిక సంఘాల ద్వారా ఒకరోజు భత్యాన్ని బంగ్లాదేశ్ స్వాతంత్ర్యయోధుల సహాయార్థం అందజేయవలసిందని కోలాడు బంగారం గనుల కార్మికులకు బంగ్లాదేశ్ స్వాతంత్ర్య యోధుల సహాయక సంస్థ విజ్ఞప్తి చేసింది.

బంగ్లాదేశ్ విద్యార్థుల సంఘం నాయకుని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 7—బంగ్లాదేశ్‌ను సర్వ సత్తాక ప్రతిపత్తిగల దేశంగా గుర్తించాలని, పశ్చిమ పాకిస్తాన్ సైనికుల కిరాతక చర్యలను ప్రతిఘటిస్తూ బంగ్లాదేశ్ ప్రజలు సాగిస్తున్న పోరాటాన్ని నైతికంగాను, వస్తు సహాయంతోను సమర్థించ వలసిందని ఇండియాను, ప్రపంచ దేశాలను బంగ్లాదేశ్ విద్యార్థి సంఘం అధ్యక్షుడు శ్రీ ముదుల్ ఇస్లాం నిన్న విజ్ఞప్తిచేశారు.

సినిమా హాల్స్‌చే ఏడు లక్షల విరాళం

కలకత్తా, మే 7—దేశం తూర్పు ప్రాంతంలోని సినిమాహాల్సు ఒక్కరోజున ఆమ్మే టికెట్లకు వచ్చిన ఏడు లక్షల రూపాయలను బంగ్లాదేశ్ సహాయనిధికి సమర్పించినట్టు ఈస్టర్న్ ఇండియా సినిమా హాల్స్ సంస్థ నిన్న ప్రకటించింది.

కాందిశీకులకు సమితి సంస్థ సహాయం

న్యూఢిల్లీ, మే 7— తూర్పు బెంగాల్ నుంచి వలస వస్తున్న వారిలో పిల్లలు, తల్లులకు ఆహార సప్లయిల ప్రపంచ సంకటం క్రింద 20 వేల రూపాయల విలువచేసే పాలపొడితో రేపు కలకత్తా నుంచి అగర్తలాకు ఒక విమానాన్ని పంపడానికి అంతర్జాతీయ శిశువిది ఎర్పాట్లు చేస్తున్నది.

విశాఖ జిల్లా కోడూరు గ్రామంలో అగ్నిప్రమాదం

బాలిక మృతి : 300 ఇళ్ళు పరశురామ ప్రీతి

హైదరాబాద్, మే 7— విశాఖపట్టణం జిల్లా నర్సీపటణం పోలీసు సేషన్ పర్యవేక్షణలోని కోడూరు గ్రామంలో గత బుధవారంనాడు జరిగిన అగ్నిప్రమాదంలో రెండు సంవత్సరాల బాలిక మృతి చెందినట్లు, 300 ఇళ్ళు తగులబడిపోయినట్లు నేటి మధ్యాహ్నం పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

మద్రాసులో పెద్ద అగ్నిప్రమాదం

750 పాకల దగ్ధం

మద్రాసు, మే 7— మద్రాసు నగరంలో రాయపూర్‌లో నిన్న జరిగిన పెద్ద అగ్నిప్రమాదంలో 750 పాకలు, 50 పెంకుటిళ్ళు దగ్ధమైనాయి.

అరువేల మంది ప్రజలు నిరాశ్రయులైనారు. ప్రాణనష్టం ఏదీ జరగలేదుకాని 75 వేల రూపాయల మేరకు ఆస్తినష్టం జరిగివుంటుందని అంచనావేశారు.

లోకసభ మధ్యంతరం ఎన్నికలలో కాంగ్రెసుకు రేటాయించిన ఏ నియోజకవర్గం నుంచి శ్రీ సుబ్రహ్మణ్యం పోటీచేసినా తాము బలపరచగలమని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి అరవ తేదీన తిరువిరాపల్లిలో చెప్పారు.

సమితి కార్యదర్శి పదవి

తిరిగి ఉథాంట్ కొనసాగాలని సమితి దౌత్య ప్రతినిధుల భావన

న్యూయార్క్, మే 7—సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ పదవీ కాలపరిమితి వచ్చే డిసెంబర్ 31 వ తేదీతో ముగిసిన తరువాత తిరిగి ఆ పదవికి అయనే ఎన్నిక కావాలన్న అభిప్రాయం ఇక్కడ దౌత్య ప్రతినిధులలో నానాటికి ప్రబలుతున్నది.

దానికి కారణం అగ్రరాజ్యాలకు అమోదయోగ్యుడైన అభ్యర్థి లభించకపోవడం కాదని అన్ని దేశాలు కోరినపక్షంలో పదవిలో కొనసాగడానికి ఉథాంట్ కూడా అంగీకరించవచ్చునని అనుకుంటున్నారు.

తాను పదవీ విరమణ చేయగలనని ఉథాంట్ ప్రకటించడంతో ఫిన్లాండ్, ఇథియోపియా, సింహళం దేశాలు తమ అభ్యర్థులు పోటీ చేయగలరని ప్రకటించాయి.

భాగల్పూర్ యూనివర్శిటీ మూసివేత

విద్యార్థుల అల్లర్ల ఫలితంగా

భాగల్పూర్, మే 7— భాగల్పూర్ యూనివర్శిటీ ఆవరణలో నిన్న దౌర్జన్యకర సంఘటనలు జరిగిన ఫలితంగా పరీక్షలన్నింటినీ రద్దుచేసి యూనివర్శిటీని నిరవధికంగా మూసివేశారు.

దాదాపు 500 మంది కోపోద్రిక్తులైన విద్యార్థులు నిన్న యూనివర్శిటీ భవనంపై దాడిచేసి, కొంత భవనాన్ని ధ్వంసం చేసినట్టు తెలుస్తున్నది.

పరీక్షల తేదీలను పొడిగించవలసిందిగా ఏప్రిల్ 27 వ తేదీన విద్యార్థులు వైస్ ఛాన్సలర్ ఇంటిముందు ప్రదర్శనలు జరిపినప్పటి నుంచి పరిస్థితి ఉద్రిక్తంగా వున్నది.

గత డిసెంబర్ 15 నుంచి మూసివేసి వున్న సీతారామ మిల్లులో 5వ తేదీ నుంచి తిరిగి పని ప్రారంభమైనట్టు త్రిచూర్ వార్త.

వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో అవకాశాలు

దేశాభివృద్ధికి సద్వినియోగం చేసుకొనాలని పారిశ్రామికులకు రాష్ట్రపతి శ్రీ గిరి హితవు

బెంగుళూరు, మే 7—

పారిశ్రామిక, వ్యవసాయ రంగాలలో ప్రస్తుతం వున్న సదవకాశాలను సద్వినియోగం చేసుకొనాలని, దూరదృష్టితో సాహసంతో పథకాలు వేసుకొనాలని దేశంలోని పారిశ్రామికులకు రాష్ట్రపతి శ్రీ గిరి నేడు విజ్ఞప్తి చేశారు.

దేశంలో సామాన్యుని మరచి పోరాదని చేసే ప్రయత్నాలలో సామాన్యునికి లాభం కలిగేటట్టు వుండాలని ఆయన కోరారు.

అఖిల భారత ఉత్పత్తి దారుల సంస్థ 31 వ వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ అలా అన్నారు.

ఆర్థిక రంగంలో దేశం అమోఘ విజయాలను సాధించడానికిసిద్ధంగావున్నదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

మన గ్రామాలలో కొత్త ఆశలు చిగురిస్తున్నాయని, మన వ్యవసాయం అసలు పరిస్థితిని మార్చి వేసిందని, మొత్తంమీద దేశం ఆశాజనకమైన పరిస్థితులలో వున్నదని రాష్ట్రపతి వివరించారు.

ఇటీవల దేశంలో ప్రజలు ఉక్కుమ్మడిగా శాంతియుతంగా తమ అభిప్రాయాలను వ్యక్తం చేసిన, సంఘటనను (ఎన్నికలు) ప్రస్తావించారు.

ఇది వరకు ఎన్నడూ లేనంత అధికంగా ప్రజలు ప్రజాస్వామ్య, సెక్యూలర్ సోషలిస్టు సమాజంవల్ల విశ్వాసాన్ని వ్యక్తం చేశారని అన్నారు.

ప్రజలలో ఇంత పెద్దఎత్తున కలిగిన చైతన్యంతో దేశంలో నిరుద్యోగం, దారిద్ర్యాలను నిర్మూలించేందుకు భారీ ప్రయత్నాలుచేసే సమయం వచ్చిందని రాష్ట్రపతి వివరించారు.

మన ప్రజల ఆశయాలు చాలా ఉన్నతమైనవని, వాటిని ఎలాగైనా సాధించిపెట్టాలని కూడా ఆయన ఉద్ఘాటించారు.

"మనం సాధించిన రాజకీయ సుస్థిరత హృదయకమైనది, భవిష్యత్తును ఆశతోను, విశ్వాసంతోను చూడవచ్చును" అని ఆయన వివరించారు.

ఇంతవరకు సద్వినియోగం కాకుండా వున్న అంగబలాన్ని ఉపయోగించుకొనడానికి వీలుగా లఘుపరిశ్రమలు, కుటీర పరిశ్రమలను అభివృద్ధి పరచడం అవసరమని అన్నారు.

లఘుపరిశ్రమలను పెద్దఎత్తులో ప్రారంభించాలని విద్యావంతులైన యువకులకు రాష్ట్రపతి సలహా ఇచ్చారు.

దేశంలో లఘుపరిశ్రమలు, భారీపరిశ్రమల మధ్య వైరమేమి లేదని, ఈ రెండు పరిశ్రమలు పరస్పరం ఆధారపడి వుంటున్నాయని అన్నారు.

"కరెన్సీ సంక్షోభానికి మా విధానాలు కారణం కావు"

వడ్డీరేట్లమధ్య వ్యత్యాసాలు మూలమని అమెరికా ఖజానా మంత్రి ప్రకటన

బాన్, మే 7—

ప్రపంచ ద్రవ్యవ్యవస్థను చెక్కుచెదరకుండా సమతూకంలో నిలబెట్టేందుకు ఇతర దేశాలతో సహకరించడానికి అమెరికా సిద్ధంగా వున్నప్పటికీ, కరెన్సీలమధ్య నిష్పత్తిని మార్చేవిషయమై ఆయాదేశాలు ఎలాటి నిర్ణయాలైనా చేసుకొనవచ్చునని అమెరికా ఖజానామంత్రి జాన్‌కొనల్లీ నిన్న ప్రకటించారు.

కొనల్లీ నిన్న పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ, నేడు ఏర్పడిన కరెన్సీ సంక్షోభం ప్రధానంగా అమెరికన్ ఆర్థిక విధానాల ఫలితంకాదని. అలాగే డాలర్ విలువ పతనమైన దాని ఫలితముకాదని అన్నారు.

ఈ సంక్షోభం వడ్డీరేట్లలోవున్న వ్యత్యాసాల ఫలితమూ, మారకంరేట్లు విషయమై స్పెక్యులేషన్ ఫలితమూనని ఆయన చెప్పారు.

అంతర్జాతీయ ద్రవ్య పరిస్థితికి స్థిరత్వం చేకూర్చడంలో సహాయపడడానికి అమెరికాకు ఒక మార్గం వున్నదని, యూరప్‌లో పుండిపోయిన "డాలర్లనుంచి ("యూరో-డాలర్స్" అంటారు) మరిన్ని మొత్తాలను తెచ్చుకోవడమే ఈ మార్గమని ఆయన అన్నారు.

ఈ పద్ధతివల్ల అమెరికాసుంచి బయటకు తరలిపోతున్న డబ్బును తిరిగి స్వదేశానికి మళ్ళించ వచ్చునని. ద్రవ్యోల్బణ పరిస్థితిని ఎదుర్కొన వచ్చునని కొనల్లీ అన్నారు.

అంతర్జాతీయ ద్రవ్య పరిస్థితిని అమెరికా ప్రభుత్వం శ్రద్ధగా కనిపెడుతున్నదని ఆయన అన్నారు. కొన్ని యూరప్ దేశాలలో ఎక్స్ఛేంజి మార్కెట్లను మూసివేసే సందర్భం ఆందోళన ప్రకటించారు.

అంతర్జాతీయ ద్రవ్యం స్థిరత్వానికి సహకరించడంతోపాటు అమెరికా, తన దేశ వ్యవహారాలను ఆ లక్ష్యానికి అనుగుణంగా తీర్చిదిద్దుకొన గలదని కూడా ఆయన చెప్పారు. అంతర్జాతీయ ద్రవ్యవ్యవస్థపై అమెరికా నియంతగా వ్యవహరించడం లేదని చెప్పారు.

మార్క్ విలువను పెంచాలని పశ్చిమ జర్మనీ ప్రయత్నం

మార్క్ విలువను పెంచడానికి పశ్చిమ జర్మన్ ఆర్థికమంత్రి కార్ల్ స్కీల్ సుముఖత ప్రకటించారు.

అయితే దేశంలోని పారిశ్రామిక, వ్యవసాయక వర్గాలు, ఇందుకు సుముఖంగా లేవని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నిన్న బాన్‌లో చెప్పారు.

మార్క్ విలువను పెంచడమంటే, డాలర్‌తో ప్రస్తుతం తమ కరెన్సీకున్న నిర్ణీత నిష్పత్తిని మార్చి, మార్క్‌కు స్వతంత్ర ప్రతిపత్తిని నిర్ణయించడమే అవుతుంది.

మంత్రివర్గం నిర్ణయం ఆదివారం నాటికిగాని తెలియదు.

అయితే విల్లీబ్రాంట్ ప్రభుత్వానికి జర్మన్ మార్క్ విలువను పెంచాలన్న ఉద్దేశంలేనిని ప్రభుత్వ ప్రతినిధి తెలిపారు.

పశ్చిమ జర్మనీ, తదితర యూరప్ దేశాలకి ప్రవాహంగా వస్తున్న డాలర్ల బెదరును ఎదుర్కొనడానికి మార్గాలను అన్వేషించేందుకు నిన్న బ్రసెల్సులో కామన్ మార్కెట్ ఆర్థిక, ద్రవ్యశాఖ మంత్రులు అత్యవసర సమావేశం జరిపారు.

14 సంపన్న దేశాల రిజర్వు నిధులు

వాషింగ్టన్, మే 7— పారిశ్రామికంగా బాగా అభివృద్ధి చెందిన 14 దేశాల మొత్తం రిజర్వు నిధులు 1971 మొదటి మూడు మాసాలకు రు. 52.81 కోట్లకు పెరిగినట్టు అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ(ఐ.ఎమ్.ఎఫ్.) మొన్న ప్రకటించింది.

ఈ నిధులలో బంగారం, విదేశీ మారక ద్రవ్యం, స్పెషల్ డ్రాయింగ్ రైట్స్, 13 దేశాల రిజర్వులు వున్నాయి.

కామన్ మార్కెట్‌లో బ్రిటన్ ప్రవేశంసమస్య

విల్లీ బ్రాంట్ వివరణ

లండన్, మే 7—కామన్ మార్కెట్‌లో బ్రిటన్ సభ్యదేశం కావడంకన్న మరొక మార్గం దానికి లేదని పశ్చిమ జర్మనీ ఛాన్సలర్ విల్లీ బ్రాంట్ మొన్న బ్రిటిష్ పార్లమెంటేరియన్లతో మాట్లాడుతూచెప్పారు.

కామన్ మార్కెట్‌లో బ్రిటన్ చేరం నిరాకరించడంవల్ల తీవ్రమైన ఫలితాలు ఉత్పన్నంకాగలవని ఆయన చెప్పారు.

బెంగాల్ అసెంబ్లీ వాయిదా

కలకత్తా, మే 7 — పశ్చిమ బెంగాల్ శాసనసభ శీతాకాల సమావేశానికి వేసవి కాల సమావేశానికి మధ్య కాలంలో చనిపోయిన సభ్యులు, తతితర ప్రముఖుల గౌరవార్థం అసెంబ్లీలోని ఎట్టి కార్యక్రమాన్ని నిర్వహించకుండానే వాయిదా పడింది.

ఇండియాకు అమెరికన్ సహాయ సంస్థ (యు ఎస్. ఎయిడ్) కొత్త డైరెక్టరు హోవర్డ్ హ్యూస్టన్

బలవంతంగా ఢిల్లీ గురుద్వారాఆక్రమణ

సాయుధ శిక్షులచే

న్యూఢిల్లీ మే 7—దాదాపు చొక్ సిన్ గంజిలోని గురుద్వారాపై నేటి తెల్లవారు ఝామున సల్గురు స్త్రీలు, ముగ్గురు పిల్లలతో సహా 18 మంది సాయుధులైన శిక్షులు దాడి జరిపి ఆక్రమించుకొన్నారు.

పోలీసులనుంచి అందిన ప్రాథమిక సమాచారం ప్రకారం తెల్లవారు ఝామున మూడు గంటలకు సాయుధులైన శిక్షులు ఒక ట్రక్కులోవచ్చి బలవంతంగా గురుద్వారాలోకి ప్రవేశించారు.

సేవాదార్లు పోలీసు ప్రదాన్‌తో ముష్టియుద్ధానికిదిగారు,. అయితే ఎవరూగాయపడలేదు.

సాయుధులైన శిక్షులు లోనికి ప్రవేశించి తలుపులు బిగించుకొని తెరవలేదు.

సమాచారం అందిన వెంటనే నగర డిప్యూటి కమిషనర్, సిటి మేజస్ట్రేటు, సీనియర్ పోలీసు అధికారులు హుటాహుటీగా గురుద్వారా వెళ్లారు.

పరిస్థితి ఉద్రిక్తం కాకుండా చూడడానికి పోలీసులు జాగ్రత్తపడుతున్నారు.

జైళ్ళకు వెళ్ళే పతి అయిదుగురిలో ఒకే యువకుడు

కేంద్ర సంస్థ ఆందోళన

న్యూఢిల్లీ, మే 7— నేరాల వల్లకాక, విచారణ కొసంగాని జైళ్ళలో వుండబడిన పిల్లలు, యువకులకు సంబంధించిన వివరాలు ఆందోళనకరంగా వున్నాయి.

నేరస్థుల సంస్కరణల కేంద్ర సంస్థ అందనాల ప్రకారం వివిధ కారణాల వల్ల జైళ్ళలో వున్న ప్రతి అయిదుగురిలో వున్న 21 సంవత్సరాలలోపు వ్యక్తి వుంటున్నాడని సంవత్సరానికి మొత్తం మీద 18 లక్షల 50 వేలమంది జైళ్ళకు వస్తూ వుండగా వారిలో 2 లక్షల 70 వేలమంది యువకులేనని తెలుస్తున్నది.

బెంగాలీ చిత్రం 'సగినా మహదో'

సోవియట్ చలన చిత్రోత్సవానికి ఎన్నిక

న్యూఢిల్లీ, మే 7 — జులై 19 నుంచి ఆగస్టు రెండవతేదీ వరకు మాస్కోలో జరిగే ఎడవ అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో పాల్గొనే భారతీయ చిత్రంగా తపన్‌సిన్హా బెంగాలీలో నిర్మించిన 'సగినా మహదోను ఎన్నిక చేశారు.

8 లక్షల విలువచేసే విదేశీ వస్త్రాలు

బొంబాయిలో కస్టమ్స్ అధికారులచే పట్టివేత

బొంబాయి, మే 7— 8 లక్షల రూపాయల విలువచేసే 60 దేశీ విదేశీ వస్త్రాలను కస్టమ్స్ అధికారులు గత రాత్రి దక్షిణ బొంబాయి- ని ఒక గిడ్డంగిలో పట్టుకొన్నారు.

ఆ గిడ్డంగి యజమాని పరారీలో వున్నట్లు తెలుస్తున్నది.

బెంగాల్‌లో నలుగురి మరణం

దౌర్జన్య సంఘటనలలో

కలకత్తా, మే 7—హౌరా, 24 పరగణాల జిల్లాలో గత 24 గంటల కాలంలో జరిగిన దౌర్జన్య సంఘటనలలో నలుగురు మరణించగా అయిదుగురు గాయపడినట్లు తెలుస్తున్నది.

మరణించిన వారిలో నక్సలైట్స్‌చే హతమైనదిన ఫార్వర్డ్ బ్లాక్ యువకుడు ఒకరున్నారు.

ఉత్తరప్రదేశ్ మంత్రివర్గం

లక్నో, మే 7— ఉత్తరప్రదేశ్ మంత్రివర్గం విస్తరణ మే 16 వ తేదీలోగా జరిగే అవకాశాలున్నాయని అధికార కాంగ్రెస్ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

ముఖ్యమంత్రి శ్రీ త్రిపాఠి ప్రస్తుతం ఢిల్లీలో వున్నారు.

"నా కయిరో పర్యటన ప్రయోజనకరంగా"

అమెరికా విదేశాంగ మంత్రి విలియమ్ రాజర్స్ ప్రకటన

కయిరో, మే 7—తన కయిరో పర్యటన "ప్రయోజనకరం" అని అమెరికా విదేశాంగ మంత్రి విలియమ్ రాజర్స్ చెప్పినట్లు మధ్యప్రాచ్య వార్తాసంస్థ ప్రకటించింది.

రాజర్సు ఇజ్రాయెల్ బయలు దేరడానికి ముందు విడుదలైన ప్రకటనలో ఈ విషయం పేర్కొన్నారు.

గత అరు మాసాలుగా అమెరికా చేస్తున్న కృషి ఫలించినదని రాజర్స్ అన్నారు.

ప్రెసిడెంటు పాదర్‌సు నిన్న రాజర్స్ కలుసు కొన్నప్పుడు పశ్చిమ ఆసియా పరిస్థితిని గురించి వివరంగా చర్చించినట్లు ఆ ప్రకటనలో వివరించారు.

ఈ చర్చలను ఈ వేసవిలో కొనసాగించగలమని, అరబ్ రిపబ్లిక్ విదేశాంగ మంత్రి మహ్మద్ రియాద్ వాషింగ్టన్ వచ్చినప్పుడు సంభాషణలు కొనసాగుతాయని రాజర్స్ చెప్పారు.

ఇజ్రాయెల్ నాయకులతో విలియమ్ రాజర్స్ చర్చలు

టెల్‌అవీవ్, మే 7— అరబ్ ఇజ్రాయెల్ వివాదంపై ఇజ్రాయెల్ నాయకులతో అమెరికా విదేశాంగ మంత్రి విలియమ్ రాజర్స్ జరిపిన చర్చలు తీవ్ర స్థాయిలో జరిగినట్లు "జెరూసలెం పోస్టు" పత్రిక వెల్లడించింది.

పశ్చిమ ఆసియా పరిస్థితిపై అమెరికా, ఇజ్రాయెల్ వైఖరులతో వున్న విబేధాలు ప్రస్ఫుటమైనవని ఆ పత్రిక పేర్కొన్నది.

రాజర్స్ పర్యటన వల్ల సూయెజ్ కాల్వ వివాదం పరిష్కారంపై అభిప్రాయబేధాలు తీవ్రతరం కావడం మాత్రమేగాక, మొత్తం వివాదం పరిష్కారం పైనే అభిప్రాయ బేధాలు కానవచ్చినవని "జెరూసలెం పోస్టు" పత్రిక వెల్లడించింది.

రాజర్స్ పర్యటన పట్ల సోవియెట్ యూనియన్ విమర్శ

న్యూయార్క్, మే 7— పశ్చిమ ఆసియా సమస్యపై రాజర్స్ అగ్రరాజ్యాల ప్రతినిధులు తిరిగి నిన్న ఇక్కడ సమావేశమైనప్పుడు విలియమ్‌రాజర్స్ పశ్చిమ ఆసియా రాజ్యాల పర్యటనలవల్ల సోవియెట్ యూనియన్ ప్రతికూల తీరుగా విమర్శించారు.

పశ్చిమ ఆసియాలో సమితి శాంతి సాధన కృషి

మాస్కో, మే 7 — పశ్చిమ ఆసియాలో శాంతి సాధనకు సమితి ప్రతినిధి శ్రీ గున్నార్ జారింగ్ తన కృషి కొనసాగించాలని తాము గట్టిగా అభిప్రాయపడుతున్నట్టు సోవియెట్ ప్రధాని కోసిగిన్ నిన్న ఫ్రెంచి విదేశాంగమంత్రి మారిషుమన్‌కు చెప్పారు.

జారింగ్ బృందానికి తగు ప్రోత్సాహ మివ్వాలని, ఆ బృందానికి తగు సహాయం చేయాలని ఇద్దరు నాయకులు అంగీకరించినట్టు అభిజ్ఞవర్గాలవారు చెప్పారు.

కోసిగిన్‌కు శ్రీ పుమన్ నిన్న క్రెమ్లిన్‌లో కలుసుకున్నారు. వీరిరువురూ రెండు దేశాల మధ్య ఆర్థిక సహకారానికి గల అవకాశాలను గురించి చర్చించారు.

"పాక్ సరిహద్దులలో భారత సేనల సమీకరణ జరగలేదు"

ఇస్లామాబాద్ ప్రకటనపై అమెరికాకు ఇండియా స్పష్టీకరణ

వాషింగ్టన్, మే 7 — భారత సేనలు పైమానికి, నౌకాదళం మద్దతుతో పాకిస్తాన్ సరిహద్దుల సమీపంలోకి వచ్చినట్టు వచ్చిన వార్తలు అబద్ధాలని నిక్సన్ ప్రభుత్వానికి ఇక్కడ భారత దౌత్యోద్యోగులు స్పష్టం చేశారు.

పాకిస్తాన్ సాయుధదళాల గూఢచారి శాఖ చీఫ్ మేజర్ జనరల్ అక్బర్‌ఖాన్ ఇటీవల చేసిన ప్రకటనలో ఈ అరోపణలు వున్నాయి.

భారత దౌత్యకార్యాలయం ప్రతినిధి నిన్న ఒక ప్రకటన చేస్తూ భారత సరిహద్దు సమీపంలో పాక్ సైన్యం పెద్దఎత్తున హత్యాకాండ కొనసాగిస్తున్నప్పటికి. కాందిశీకుల సహాయ కార్యక్రమాలకు అది అంతరాయంగా వున్నప్పటికి, భారత సేనలు తమ స్థావరాలనుంచి కదలలేదని స్పష్టం చేశారు.

తమ సైనికులు తూర్పు బెంగాల్‌లోకి అక్రమంగా దొచ్చుకొని వెళ్ళ లేదనీ కూడా భారత ప్రభుత్వం పెక్కుసార్లు స్పష్టం చేసినట్టు అయన పేర్కొన్నారు.

తూర్పు బెంగాల్ నుంచి భారత భూభాగంలో ప్రవేశించిన 10 లక్షల మంది కాందిశీకులకు సహాయ కార్యక్రమాలకు సంబంధించిన అంశాలపై భారత దౌత్య కార్యాలయం ప్రతినిధులు విదేశాంగ శాఖతోను అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ అమెరికా శాఖతోను చర్చలు జరుపుతున్నారు.

అమెరికా ఆయుధాలను ఉపయోగించి పాకిస్తాన్ సైన్యం బంగ్లాదేశ్ నుంచి పలువురిని తరిమివేయడంవల్ల తూర్పుబెంగాల్‌కు కాందిశీకులు వచ్చారని అందువల్ల వారికి సహాయ కార్యక్రమాలు కొనసాగించడానికి సహాయం చేసే దాత్యత అమెరికాపైకలదని భారత దౌత్య ప్రతినిధి చెప్పారు.

ఈ వాదనను అమెరికాతిరస్కరించినందికాని కాందిశీకుల సహాయానికి అంతర్జాతీయంగా ఎట్టి కృషి జరిగినా అమెరికా తోడ్పడగలదని స్పష్టం చేశారు

బంగ్లాదేశ్‌లో స్వాతంత్ర్యమాన్ని అణచి వేయడానికి తమ అయుధాలను వినియోగించ వలదని పాకిస్తాన్‌ను అమెరికా కోరినట్లు విదేశాంగశాఖ ఉద్యోగులు వెల్లడించారు.

నియత్నంలో దోపిడి విరమణ

బుద్ధజయంతి సందర్భంగా రెండురోజులు పాటించగలరట

బ్యాంగాన్, మే 7— బుద్ధజయంతి సందర్భంగా రేపు ఉదయం 8.00 గంటల నుంచి రెండు రోజులపాటు జాతీయ ఏకోదన సంఘటన యుద్ధ విరమణ ప్రకటించింది.

ఈ విషయాన్ని నియత్నాంగ్ రేడియో ప్రసారం చేసింది.

బుద్ధ జయంతి సందర్భంగా రేపు మధ్యాహ్నం నుంచి 24 గంటలపాటు యుద్ధ విరమణ అమలు జరుపగలమని బ్యాంగాన్ ప్రభుత్వం లోగడ ప్రకటించింది.

పారిస్ శాంతి సంభాషణలు

ఇండో-చైనా పోరాటంలో మునిగివున్నదుకని నిన్న ఎడు గంటల రీలిగా నిక్సన్ ప్రభుత్వంబల ప్రయోగానికి దిగినదని పారిస్ శాంతి చర్చలలో పాల్గొంటున్న వియత్నాంగ్ విప్లవ ప్రభుత్వం ప్రతినిధి శ్రీమతి దిన్ అరోపించారు.

పాకిస్తాన్‌కు ఆయుధ సహాయం నిలిపివేత

అమెరికా సెనేట్ విదేశ వ్యవహారాల సంఘం తీర్మానం

వాషింగ్టన్, మే 6—

తూర్పు పాకిస్తాన్ సంఘర్షణ పరిష్కారమయ్యేవరకు అమెరికా ఆయుధ సహాయాన్ని నిలిపివేయాలని అమెరికా సెనేట్ విదేశ వ్యవహారాల సంఘం నేడొక తీర్మానాన్ని ఆమోదించింది.

ఈ తీర్మానానికి అమెరికా ప్రభుత్వం వ్యతిరేకించింది. అయినప్పటికి తీర్మానాన్ని ఆమోదించారు. మూజువాణి ఓటుతో ఈ తీర్మానాన్ని ఆమోదించారు.

అమెరికా ఆయుధ సహాయాన్ని నిలిపివేయడంవల్ల పాకిస్తాన్‌తో అమెరికాకున్న సంబంధాలు చెడిపోగలవని అమెరికా ప్రభుత్వం వాదించింది.

తూర్పుపాకిస్తాన్‌లో సంఘర్షణ పరిష్కార మయేంతవరకు, బాధితులకు సహాయం అందజేసేంతవరకు పాకిస్తాన్‌కు ఆయుధ సహాయం నిలిపివేయాలని ఆ తీర్మానంలో కోరారు.

కేంద్ర మంత్రివర్గ సభ్యుడుగా శ్రీ ఉమాశంకర్ దీక్షిత్‌చే ప్రమాణస్వీకారం చేయిస్తున్న రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి

గుప్త ధనం నిరోధక చర్యలలో జాప్యం

ప్రత్యక్ష పన్నులకు సంబంధించిన వాంఛూ కమిటీ నివేదిక ఆలస్యం కావచ్చునట

న్యూఢిల్లీ, మే 6—

ప్రత్యక్ష పన్నులకు సంబంధించి వాంఛూ కమిటీ నివేదిక సమర్పించడానికి జాప్యం జరగవచ్చునని తెలుస్తున్నది. దీని వల్ల గుప్తధనం నిరోధక చర్యలు ఆలస్యం కావచ్చునని భావిస్తున్నారు.

1970 మార్చిలో కేంద్ర ప్రభుత్వంచే సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ కె. ఎన్. వాంఛూ అధ్యక్షతన నియమించబడిన కమిటీ గుప్త ధనం బయటపెట్టడానికి అవసరమైన నిర్మాణాత్మక, నిర్దిష్ట చర్యలు సూచించవలసివుంది.

గుప్తధనం వెలుగులకు అరికట్టడానికి, పన్ను ఎగవేతను వివిధ న్యాయబంధమైన విధానాల ద్వారా నిరోధించడానికి ఈ కమిటీ సూచనలు చేస్తుంది.

ప్రస్తుత సూచనలను బట్టి ఈ కమిటీ ఈ సంవత్సరం డిసెంబర్‌లోగా నివేదిక సమర్పించకపోవచ్చునని తెలుస్తున్నది.

గుప్త ధనం సమస్య దేశ ఆర్థిక వ్యవస్థపై చూపుతున్న దుష్ప్రభావాన్ని గురించి విప్లవుల సంఘం నివేదిక ప్రభుత్వానికి ఈ నెలలో అందవలసి వున్నది.

కమిటీ తాత్కాలిక నివేదిక 1970 డిసెంబర్‌లో అందుతుందని అనుకున్నారు. అయితే, ఈ కమిటీ విడుదలచేసిన ప్రశ్నావళికి అధిక సంఖ్యలో సమాధానాలివ్వడం, కమిటీ ముందు సాక్ష్య మివ్వడానికి అధిక సంఖ్యలో హాజరుకావడం వల్ల ఆలస్యం జరిగింది.

ఇప్పటికి రెండు వందల మంది సాక్ష్య మిచ్చారని తెలుస్తున్నది. కమిటీ నివేదిక వ్రాయడం జూలైలో ప్రారంభిస్తుందట.

అయితే, మే 28 వ తేదీన సమర్పించే బడ్జెట్టులో కమిటీ సిఫార్సులలో కొన్నిటి నయినా చేర్చాలని కేంద్ర ప్రభుత్వం తహతహలాడుతున్నట్లు తెలుస్తున్నది.

అయితే కమిటీ సాక్ష్యం సేకరించడం లోనే జూన్ వరకు ఒకన్నట్లు పుటుందని తెలుస్తున్నది.

ఐక్యరాజ్య సమితి బృందం ఢిల్లీ రాక

శరణార్థుల అవసరాలను అంచనావేయడానికి

న్యూఢిల్లీ, మే 6— బంగ్లాదేశ్‌నుంచి వచ్చిన శరణార్థుల సహాయ అవసరాలను అంచనావేయడానికి శరణార్థులకు సంబంధించి సమితిలోని హైకమిషనర్‌కు ప్రాతినిధ్యం వహించే ముగ్గురు సభ్యులగల బృందం నేడు ఇక్కడకు వచ్చింది.

ఈ బృందానికి డిప్యూటీ హైకమిషనర్ చార్లెస్ మ్యాస్ నాయకత్వం వహించారు.

తూర్పు బెంగాల్‌లో ఆహారం, మందుల నిల్వలు ప్రస్తుతం సరిపడేటట్టుగా వున్నాయని పాకిస్తాన్ ప్రభుత్వం హామీ ఇచ్చినట్టు విదేశాంగ శాఖ ప్రతినిధి ఛార్లెస్ బ్రే ప్రకటించారు.

బెంగుళూరులో సహాయక కమిటీ

బెంగుళూరు, మే 6— మైసూర్ గాంధీ స్మారకనిధి అధ్యర్యంలో నిన్న ఇక్కడ జరిగిన ఒక సభలో బంగ్లాదేశ్ నుంచి వస్తున్న కాందిశీకులకు సహాయం చేసేందుకు కమిటీ ఏర్పడింది. కమిటీకి బెంగుళూరు మేయర్ శ్రీ జె.లింగయ్య అధ్యక్షుడుగా ఎన్నికైనారు.

కేంద్రానికి బెంగాల్ కమ్యూనిస్టు పార్టీ విజ్ఞప్తి

కలకత్తా, మే 6— బంగ్లాదేశ్ స్వాతంత్ర్య యోధులకు సర్వసహాయాలు చేయవలసిందని, బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని తక్షణమే గుర్తించాలని బెంగాల్ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర మండలి కేంద్రప్రభుత్వాన్ని కోరింది.

ఉ థాంట్‌తో సమర్ సేన్ చర్చలు

వాషింగ్టన్, మే 6— బంగ్లాదేశ్‌లో పరిస్థితి, అక్కడ నుంచి ఇండియాకు వస్తున్న కాందిశీకుల వల్ల ఉత్పన్నమైన పరిస్థితిపై సమితిలో భారత ప్రతినిధి శ్రీ సమర్ సేన్ సమితి ప్రధాన కార్యదర్శి ఉ థాంట్‌తో నిన్న చర్చించారు.

కాందిశీకుల సంస్థ హైకమిషనర్ సమితి అధికారులు, సమితి సంస్థల అధికారులతోను చర్చిస్తున్నట్టు ఐక్యరాజ్య సమితి వర్గాలు తొలుత ప్రకటించాయి.

హైకమిషనర్ ఢిల్లీకి అయన ప్రతినిధులు భారత ప్రభుత్వంతో చర్చిస్తున్నట్టు కూడా ఆ వర్గాలు ప్రకటించాయి.

బంగ్లాదేశ్ గుర్తింపుకు వివిధ సంస్థల విజ్ఞప్తులు

కలకత్తా, మే 6— బంగ్లాదేశ్ గుర్తింపు ఉద్యమం జాతీయ సమన్వయ సంఘం నిన్న ఇక్కడ బ్రహ్మాండమైన సభ జరిపింది.

బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని తక్షణమే భారత ప్రభుత్వం గుర్తించాలని కోరుతూ అఖిల భారత బంగ్లాదేశ్ గుర్తింపు దినం జరపాలని ఈ సభలో నిర్ణయించారు.

కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ విజ్ఞప్తి

బొంబాయి, మే 6— స్వతంత్ర బంగ్లాదేశ్‌ను గుర్తించడంలో ఇండియా అన్ని దేశాలకు దారి చూపాలని కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ మహారాష్ట్రశాఖ భారత ప్రభుత్వానికి నిన్న విజ్ఞప్తి చేసింది.

విదేశాలకు యు. పి. పాతకాంగ్రెసు విజ్ఞప్తి

లక్నో, మే 6— బంగ్లాదేశ్‌లో స్వాతంత్ర్య సమరాన్ని అణగ దొక్కడం సైనిక ప్రభుత్వం అవసరత వరకు పాకిస్తాన్‌కు అయుధాలు, ఆర్థిక సహాయంవంటి అత్యవసర సహాయ సహకారాలను ఆపివేయవలసిందని ఉత్తరప్రదేశ్ పాత కాంగ్రెసు నిన్న సోవియట్ యూనియన్‌ను, అమెరికాను కోరింది.

స్వీడన్‌లో రచయితల, జర్నలిస్టుల కృషి

కలకత్తా, మే 6— బంగ్లాదేశ్‌కు సమర్థనగా స్వీడన్‌లో పెక్కుమంది రచయితలు, జర్నలిస్టులు, పార్లమెంటేరియన్లు సంతకాల సేకరణ ఉద్యమం ప్రారంభించారు.

బంగ్లాదేశ్ పట్ల ప్రజలలో సర్వత్ర సానుభూతి వ్యక్తమవుతున్నదని స్వీడన్‌లో బంగ్లాదేశ్ ప్రభుత్వ ప్రతినిధి అన్నారు.

స్కూటర్ ప్రమాదంలో బాలిక దుర్మరణం

భువనగిరి, మే 6— స్కూటర్ ఢీకొనడం వల్ల గత శనివారంనాడు ఇక్కడ 11 సంవత్సరాల బాలిక మరణించింది.

పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

రాష్ట్రంలో పరిశ్రమల నిర్వహణకు ఆర్డినెన్స్

ఆర్థిక దుస్థితిలోవున్న ఫ్యాక్టరీలపై ప్రభుత్వానికి అధికారమిచ్చే నిమిత్తం గవర్నర్‌చే జారీ

హైదరాబాద్, మే 7—

నిరుద్యోగ సమస్య పరిష్కారానికి సహాయక చర్యగా, లేదా నిరోధక చర్యగా కొన్ని పారిశ్రామిక సంస్థల నిర్వహణకు ప్రభుత్వానికి అధికారం కల్పిస్తూ ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఒక ఆర్డినెన్స్ జారీచేశారు.

వరంగల్‌లోని అజాంజాహి మిల్స్, హైదరాబాద్‌లోని మెహతా సహకార నూలుమిల్లు ప్రస్తుతంవున్న ఆర్థిక దుస్థితి ఈ ఆర్డినెన్స్‌ల జారీకి కారణమని తెలుస్తున్నది.

ఈ రెండు సంస్థలకు నిరుద్యోగ సమస్య పరిష్కార సహాయక చర్యల క్రింద ప్రభుత్వం తీసుకొని నిర్వహించడానికి వీలు కల్పించవలసి వుంటుందని తెలుస్తున్నది.

"ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక సంస్థల సహాయక (ప్రత్యేక సూత్రాల) ఆర్డినెన్స్" చేతతో వుండే ఈ ఆర్డినెన్స్ రాష్ట్రంమొత్తానికి వర్తిస్తుంది.

ఏ పారిశ్రామిక సంస్థయినా సహాయం పొందవలసిన సంస్థగా ప్రకటించే నోటిఫికేషన్ మొదటిసారి 12 నెలల కాలం వీలవ కలిగివుంటుంది. అయితే, దానిని తదుపరి 12 నెలలకు మించకుండా పొడిగించవచ్చు. అయితే, మొత్తం వ్యవధి అయిదు సంవత్సరాలకు మించరాదు.

బెర్లిన్ సమస్యపై సంప్రతింపులు

సమితిఅధికారులపై ఉ థాంట్ ఆంక్షలపట్ల ఫిర్యాదు

న్యూయార్క్, మే 6— బెర్లిన్‌లో జరిగే సమావేశాలకు ఐక్యరాజ్యసమితి అధికారులు హాజరుకారాదని అదేశిస్తూ చేసిన నిర్ణయం గురించి సమితి ప్రధాన కార్యదర్శి ఉ థాంట్‌కు అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్‌లు ఫిర్యాదు చేశాయని దౌత్యవర్గాలు తెలిపాయి.

బెర్లిన్ సమస్యకు సంబంధించిన కీలకమైన సంప్రతింపులకు అవరోధం కలుగకుండా వుండేందుకే ఉ థాంట్ ఈ నిర్ణయం తీసుకున్నారని సమితి ప్రతినిధి గత శుక్రవారంనాడు చెప్పారు.

బెర్లిన్ సమస్య గురించి నాలుగు అగ్ర రాజ్యాల మధ్య కొంతకాలంగా సంప్రతింపులు సాగుతున్నాయి. అయితే, అవి ఎంత వరకు ఫలించింది తెలియదు.

శ్రీ చొక్కారావు ఢిల్లీ పయనం

హైదరాబాద్, మే 7 — తెలంగాణాలో జరిగిన అభివృద్ధి కార్య క్రమాలను సమీక్షించడానికి ఢిల్లీలో ఏర్పాటైన సమావేశానికి హాజరయే నిమిత్తం ప్రాంతీయ సంఘం చైర్మన్ శ్రీ జె. చొక్కారావు నేడిక్కడ నుంచి ఢిల్లీ వెళ్ళారు.

ఈ నెల 11వ తేదీన కమిటి సమావేశం ఢిల్లీలో జరుగుతుంది.

ముఖ్యమంత్రి 10వ తేదీన ఢిల్లీ వెడుతున్నారు.

(1 వ పేజీ తరువాయి)

అవాస్తవం చేసుకొనవలసిన అవసరం లేదని అన్నారు. ప్రస్తుత పరిస్థితులలో ఇండియా "వేచిచూసే" విధానాన్ని అవలంబించవలసి వుంటుందని ఆమె చెప్పారు.

ఈ సమస్యను సమితికి తీసుకొని వెళ్ళాలన్న సూచనకు గురించి శ్రీ స్వర్ణసింగ్ ప్రస్తావిస్తూ, తూర్పు బెంగాల్‌లో జరుగుతున్న దారుణ హత్యాకాండపై ఇతర దేశాల అభిప్రాయాలను తెలుసుకొనడానికి ఇండియా యత్నిస్తున్నదని అయన అన్నారు.

ఈ సమావేశానికి ప్రధాని, విదేశాంగ, మంత్రిగారు తప్ప క్రింది మంత్రులు పాల్గొన్నారు: శ్రీయులు జగ్‌జీవన్‌రామ్, శ్రీ వై. బి. చవాన్, పశ్యద్దీన్ అలీఅహమ్మద్, రాజ్‌బహదూర్, అస్. కె. పాటిల్కర్, ఓమ్ మెహతా.

స్వతంత్రపార్టీ నాయకులు మీనూ మసాని, ప్రజా సోషలిస్టు నాయకులందరూ—మార్క్సిస్టులు, కమ్యూనిస్టు, జనసంఘ్, ఆర్. ఎస్. పి. పి. ఎస్. పి. ఎస్. ఎస్. పి., డి.ఎం.కె. తెలంగాణా ప్రజా సమితి, ముస్లిం లీగ్, అకాలీదళ్, పాత కాంగ్రెసు, కేరళ కాంగ్రెసు హాజరైనారు.

"కాంగ్రెసువాది ఖాదీ ధరించనక్కరలేదు"

కొత్త కాంగ్రెస్ పి.సి.సి. నాయకుల సమావేశంలో సూచన

న్యూఢిల్లీ, మే 6— అలవాటుగా ఖాదీ ధరించడం, సారా ముట్టకపోవడం ఇక ముందు కొత్త కాంగ్రెసులో చేరడానికి షరతులు కావు.

ఈ మేరకు పి. సి. సి. అధ్యక్ష కార్యదర్శుల సమావేశంలో ఒక సూచనచేశారు.

బంగ్లాదేశ్ ఉద్యమం

చైనా పొరపాటు చేసినట్టు శ్రీ సంబూద్రిపాద్ వివరణ

హైదరాబాద్, మే 6— బంగ్లాదేశ్ ఉద్యమాన్ని వ్యతిరేకించడంలో చైనా "పొరపాటు" చేసినట్టు తమపార్టీ అభిప్రాయపడిందని మార్క్సిస్టు పార్టీ నాయకుడు ఇ.ఎం.ఎస్ నంబూద్రిపాద్ నేడిక్కడ అన్నారు.

రష్యా ఇండియాతో చేయకలసిన విచారణకు కూడా తమపార్టీ వ్యతిరేకమని అయన పత్రికలవారితో మాట్లాడుతూ అన్నారు.

చైనా అనుసరిస్తున్న "వింగ్‌పాంగ్ డిప్లొమసీ" రష్యా అనుసరిస్తున్న సహజీవన సిద్ధాంతం వంటిదని తాను అభిప్రాయపడుతున్నానని అయన అన్నారు.

ఇస్లామాబాద్‌కు తిరిగి ఢిల్లీ తీవ్ర నిరసన

సరిహద్దులలో భారతీయభూభాగంపై పాక్ సేనలు దురాక్రమణ జరుపుతున్నందుకు

న్యూఢిల్లీ, మే 6—

ఇండియా—తూర్పుబెంగాల్ సరిహద్దులో భారత భూభాగంలో పాక్ సైన్యం కవ్వింపు, దురాక్రమణ చర్యలు జరుపుతున్నందుకు పాకిస్తాన్‌కు ఇండియా తిరిగి నేడు నిరసన తెలియజేసింది.

పాకిస్తాన్‌కు ఇండియా నిరసన తెలపడం గత 24 గంటలలోను ఇది రెండవసారి.

రాధికాపూర్ ప్రాంతంలో మే ఒకటవ తేదీన జరిగిన సంఘటనలకు నిన్న భారత ప్రభుత్వం పాకిస్తాన్ హైకమిషనర్‌కు నిరసన తెలిపింది.

ఏప్రిల్ 13 మే రెండు తేదీల మధ్య భారత భూభాగంలోకి ఎట్టి కవ్వింపు లేకుండా పాక్ సేనలు కాల్పులు జరిపినందుకు పాకిస్తాన్‌కు నేడు నిరసన తెలిపారు.

ఈ కాల్పులు గ్రౌండ్‌రూల్స్ ఎప్పుడూ అతిక్రమించనదేకాకుండా ప్రశాంతంగా వున్న భారతీయ పట్టణాలపై దురాక్రమణ చర్య కూడానని భారత ప్రభుత్వం తన నిరసన పత్రంలో హెచ్చరించింది.

పాకిస్తానీ సైన్యం కాల్పులపట్ల ప్రాణాలు, ఆస్తులకు కలిగిన నష్టానికి నష్ట పరిహారం చెల్లించాలని భారత ప్రభుత్వం కోరింది.

ఇట్టి సంఘటనలు భవిష్యత్తులో జరగకుండా జాగరూక చర్యలు గైకొనగలదని పాకిస్తాన్ హైకమిషన్ హామీ నివ్వాలని కూడా భారత ప్రభుత్వం కోరింది.

టీచర్స్ ఉద్యోగ విరమణ వయస్సు

తగ్గింపును సవాలుచేస్తూ పెట్టిన పిటిషన్‌కు సుప్రీంకోర్టు తిరస్కృతి

న్యూఢిల్లీ, మే 6— ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టీచర్స్ ఉద్యోగ విరమణ వయస్సు 58 సంవత్సరాల నుంచి 55 సంవత్సరాలకు తగ్గిస్తూ చేసిన ఉత్తరువును సవాలు చేసే రిట్‌పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ పిటిషన్‌ను ఆంధ్రప్రదేశ్‌లోని పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తులలో పనిచేసే 387 మంది టీచర్స్ దాఖలుచేశారు.

ప్రభుత్వం ఉత్తర్వు 1967 నవంబర్ 30వ తేదీనాటికి 55 ఏళ్ళు దాటిన వారికి, దాటని వారికి మధ్య అంతరమ్యం సృష్టిస్తూ ఏక ఏక నిర్ణయంగా వున్నదని పిటిషనర్స్ వాదించారు.

పిటిషనర్ల వాదనలను కోర్టు తిరస్కరించింది.

ఎన్. జి. ఓ. ల ఆందోళన

సార్వత్రిక సమ్మెకు పెక్కు కార్మిక సంఘాల మద్దతు

ఎట్టి సహాయానికైనా ప్రతిపక్షాల సంసిద్ధత

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మే 7—

ఈ నెల 12 వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెలో పాల్గొనడానికి మరిన్ని కార్మిక సంఘాలు, ప్రతిపక్ష పార్టీలు సమ్మతి తెలియజేయడంతో రాష్ట్ర ప్రభుత్వ నాన్—గెజిటెడ్ ఉద్యోగులు చేస్తున్న ఆందోళనకు మరింత బలం వచ్చింది.

సమ్మెచేస్తున్న ఎన్.జి.ఓ.లకు ఎటువంటి మద్దతు అయినా ఇవ్వడానికి తమ పార్టీ, పార్టీ నాయకత్వం వహించిన కార్మిక సంఘాలు సిద్ధంగా వున్నాయని సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ సీతల్‌సింగ్ లస్కార్ నేడు ప్రకటించారు.

కోర్కెలు సాధించేవరకు పోరాటాన్ని సాగించే నిమిత్తం విస్తృత ప్రాతిపదికలుగల కార్యాచరణ సంఘాన్ని నియమించాలని అయన సూచించారు.

ఆందోళన సాగిస్తున్న ఉద్యోగులలో ధైర్యస్థయిర్యాలు ఉన్నత స్థాయిలో వున్నాయని హైదరాబాద్ జిల్లాలో పర్యటించిన తెలంగాణా ప్రాంతం నాన్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ బి. ఓబయ్య ప్రకటించారు.

మెహబూబ్‌నగరంలోను, హైదరాబాద్ నగరంలోను నాన్గవ తరగతి ఉద్యోగుల పట్ల పోలీసులు వ్యవహరిస్తున్న తీరుకు అయన విచారాన్ని వ్యక్తం చేశారు.

ప్రస్తుత పరిస్థితికి పూర్తి దాయిత్వ ముఖ్యమంత్రిదేనని అయన అరోపించారు.

ఇది ఇలా వుండగా సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం దగ్గర నుంచి సుల్తాన్ బజార్ బ్లాక్ టవర్ వరకు ఊరేగింపు జరుపుకొనడానికి పోలీసులు ఎన్. జి. ఓ. లకు అనుమతి ఇవ్వలేదు.

ఈ ఊరేగింపులో ఉద్యోగుల సతీమణులు కూడా పాల్గొనాలని నిర్ణయించారు. అయితే అనుమతి ఇవ్వడానికి పోలీసులు నిరాకరించినందువల్ల ఈ ఉద్దేశాన్ని విరమించుకొన్నారు.

ఏది ఏమైనా సుల్తాన్ బజార్ బ్లాక్ టవర్ వద్ద నేటి సాయంత్రం ఒక బహిరంగ సభ జరుగుతుంది.

వివాదం పరిష్కారం కాగల సూచన లేమి లేకుండా 26 వరోజు ఆందోళన కొనసాగుతున్నది.

సచివాలయంవద్ద మరొక ఉపాధ్యాయుల జట్టు రిలే నిరశనప్రదర్శన కొనసాగిస్తున్నది.

హైదరాబాద్‌లో కళాకారులకు సన్మానం

సవ్యకళాభారతి ఆధ్వర్యాన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మే 7— ప్రఖ్యాత రంగస్థల, సినినటుడు శ్రీ సి. నాగభూషణం, ఆంధ్రప్రదేశ్ నాట్య సంఘం గౌరవ కార్యదర్శి శ్రీ డి. కె. రావు విశేష వ్యవధానకు బయలుదేరుతున్న సందర్భంలో వారిని అభినందిస్తూ సవ్యకళా భారతివారు గత సాయంత్రం అభినందన సభ జరిపారు.

రవీంద్రభారతిలోని మినీథియేటర్‌లో జరిగిన ఈ సభలో శ్రీ కె. వి. గోపాలస్వామి హాజరుకుతూ, శ్రీ నాగభూషణం, శ్రీ డి. కె. రావు సంస్థలానికి చేసిన సేవలను ప్రస్తుతించారు.

ఈ సందర్భంగా శ్రీ వి. సూర్యారావు వ్రాసిన "ఎవరికోసం" నాటకాన్ని శ్రీ జి. మూర్తిరెడ్డి అంకిత మిచ్చారు.

"అంతా ఒకటే" అనే హాస్య నాటికను ప్రదర్శించారు.

సవ్యకళాభారతి కార్యదర్శి శ్రీ కె. నరసరాజు వందనసమర్పణ చేశారు.

సార్వత్రిక సమ్మెకు అర్.టి.సి. సిబ్బంది నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మే 6— మే మూడు నాలుగు తేదీలలో యూనియన్ అధ్యక్షుడు శ్రీ రాజ్‌బహదూర్ గౌడ్ అధ్యక్షతన సమావేశమైన ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగుల సంఘం కేంద్ర కమిటీ మే 12 వ తేదీన సమ్మెచేస్తున్న ఎన్.జి.ఓ.ల పట్ల సానుభూతిగా సాధారణ సమ్మెలో పాల్గొనాలని నిర్ణయించారు.

ఆర్. టి. సి. ఉద్యోగుల కోర్కెలను ప్రభుత్వం దృష్టికి తెచ్చేనిమిత్తం మే 20 వ తేదీన డిపోవారు ప్రదర్శనలు నిర్వహించాలని కూడా నిర్ణయించారు.

ఉద్యోగుల నాయకుల అభినందనలు

తెలంగాణా నాన్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం ఆపోసిడేట్ అధ్యక్షుడు శ్రీ జి. నారాయణస్వామి, ప్రధాన కార్యదర్శి శ్రీ పి. రాజయ్య నేడొక సంయుక్త ప్రకటనచేస్తూ, గత 25 రోజులుగా సమ్మె చేస్తున్న ఉద్యోగులను అభినందించారు.

తెలంగాణాకు చెందిన శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు, మంత్రులు మొదలైన వారు ముఖ్యమంత్రిపై వత్తిడితెచ్చి నాలుగు స్థంభాల లక్షలమంది ఉద్యోగుల కోర్కెలను నెరవేర్చాలని విజ్ఞప్తిచేశారు.

శ్రీ కె. ఎస్. ఎస్. మూర్తి

సచివాలయంలో ఉద్యోగులు హాజరవుతున్నట్టు ప్రభుత్వం చేస్తున్న ప్రకటన సత్యదూరమనీ, సచివాలయం టైపిస్టులు, స్టెనోగ్రాఫర్స్ సంఘం కన్వీనర్ శ్రీ కె. ఎస్. ఎస్. మూర్తి నేడొక ప్రకటన చేశారు.

ఉద్యోగుల 24 రోజులుగా సమ్మెచేస్తున్న వృత్తికి ప్రభుత్వం, ముఖ్యంగా ముఖ్యమంత్రి పట్టించుకోకపోవడం విచారకరమని అయన అన్నారు.

మే 12 వ తేదీన సాధారణ సమ్మెకు భారత ట్రేడ్ యూనియన్స్ కేంద్రం పద్దతు ప్రకటించింది. ఆ రోజు లాంఛనప్రాయంగా సమ్మె చేయాలని అనుబంధ సంఘాలకు కేంద్రం కార్యదర్శి శ్రీ సంగారి ప్రసాదరావు విజ్ఞప్తి చేశారు.

శ్రీ రామకృష్ణరావు వివరణ

ఉద్యోగాలనుంచి తొంగించిన తాత్కాలిక కోర్కెలను తిరిగి పనిలో చేర్చుకోకపోవడం ముఖ్యమంత్రి బాధించడమే అయన సమస్య పరిష్కారానికి ఇష్టపడడం లేదని స్పష్టం చేస్తున్నదని ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ మండలి కన్వీనర్ శ్రీ ఐ. వి. రామకృష్ణరావు పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి వైఖరిని అన్ని వర్గాలవారు ప్రతిఘటించాలని అయన అన్నారు.

బహిరంగ సభ

ఇక్కడ ఎన్. జి. ఓ.ల హోమ్‌వద్ద నిన్న సాయంత్రం ఒక బహిరంగ సభ జరిగింది. ఈ సభలో శాసనసభ్యులు శ్రీ రత్న సభాపతి ప్రసంగించారు, శ్రీ జె. వి. నర్సింగరావు సభకు అధ్యక్షత వహించారు.

సానుభూతి సమ్మెకు సిద్ధం

జాతీయ రంగస్థల వార్షికోత్సవాలు

ఉపముఖ్యమంత్రిచే ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మే 7 — భారత జాతీయ రంగస్థల 20 వ వార్షికోత్సవాలను ఉపముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు ప్రారంభించారు.

ఎగ్జిబిషన్ మైదానంలోని అరుబయల రంగస్థలంలో జరిగిన ఈ సభకు సంగీత, నాటక అకాడమీ అధ్యక్షులు శ్రీవనల సూర్యచంద్రరావు అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా వెలువరించిన సూచనలకు ఉపముఖ్యమంత్రి అనుకూలించారు.

రాష్ట్రంలో అభివృద్ధి చెబ్బుతోవగినంతగా జరగలేదని ఉప ముఖ్యమంత్రి అన్నారు.

సినీనటుడు శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావు ప్రసంగిస్తూ వినోద ప్రదర్శనలద్వారా వచ్చే పన్నును రంగస్థలం అభివృద్ధికి వెచ్చించాలని విజ్ఞప్తి చేశారు.

కార్యదర్శి శ్రీ కాపేశ్వరరావు కృతజ్ఞత తెలియజేశారు.

నాటక అకాడమీ కార్యదర్శి శ్రీ ఎమ్. ఎస్. సత్యారావు సుమనోజ్ఞ కరచేశారు.

పి.ఎస్.పి.అధ్యక్షునితో ఫెర్నాండెజ్ చర్చలు

బొంబాయి, మే 6— ఉభయ పార్టీల విలీనం అంశంపై ఎస్.ఎస్.పి. ప్రధాన కార్యదర్శి జార్జి ఫెర్నాండెజ్, పి. ఎస్. పి. చెయిర్మన్ శ్రీ ఎస్.ఎ.డాంగేతో "ప్రాథమిక" చర్చలు జరిపారు.

విలీనీకరణకు అనుసరించదగు విధానాలపై చర్చలు జరిగాయని శ్రీ ఫెర్నాండెజ్ పత్రికా విలేకరులతో చెప్పారు.

స్వర్ణ నియంత్రణ

కుటుంబానికి 20 తులాలకు మించి వుండరాదని శ్రీ మోహన్ ధారియా సూచన

బొంబాయి, మే 6—

కుటుంబానికి 20 తులాల బంగారం మించివుండకుండా నిషేధిస్తూ ప్రభుత్వం ఉత్తర్వు జారీచేయాలని ప్లానింగ్ శాఖ స్టేట్ మంత్రి శ్రీ మోహన్ ధారియా సూచించారు.

ఆ పరిమితికి మించివున్న బంగారాన్ని సక్షమ పరిహారం చెల్లించి ప్రభుత్వం తీసుకోవాలనీ, ఆ బంగారాన్ని అప్పగించని వారిని కఠినంగా శిక్షించాలని శ్రీ ధారియా సూచించారు.

అయన తనకు జరిగిన ఒక సన్మానసభలో దేశఆర్థిక ప్రణాళికకు వనరుల సేకరణకు గైకొనవలసిన చర్యలను గురించి ప్రసంగిస్తూ బంగారం విక్రయించే హక్కు కేవలం ప్రభుత్వానికి మాత్రమే ఉండేటట్టు చూడాలని అన్నారు.

ఈ దుర్వ్యయాల ఆర్థిక ప్రణాళికకు ఎదురేం కోట్ల రూపాయల విలువగల బంగారం సేకరించవచ్చునని శ్రీ మోహన్ ధారియా లెప్పారు.

తునిలో షెడ్‌కూలి ఏడుగురి మరణం

మరి 15 మందికి గాయాలు

హైదరాబాద్, మే 7— తూర్పు గోదావరి జిల్లా తునిలో మొన్న సాయంత్రం వీచిన పెనుగాలికి మార్కెటుషెడ్ పడిపోగా ఏడుగురు మరణించారని, మరి 15 మందికి గాయాలు తగిలినవని ఇక్కడకు అందినఅధికార సమాచారంవల్ల తెలుస్తున్నది.

విశాఖపట్టణం జిల్లా జి. కోట రు గ్రామంలో మొన్నజరిగిన అగ్నిప్రమాదంలో రెండు సంవత్సరాల చిన్న మరణించింది. మూడువందల ఇళ్ళు అగ్నికి అహుతి అయినవి.

తుంగభద్ర నీటి సమస్య

ఆంధ్ర, కర్ణాటక ముఖ్యమంత్రుల సమావేశం

హైదరాబాద్, మే 7— తుంగభద్ర నీటి సమస్యపై ఆంధ్ర, కర్ణాటక ముఖ్యమంత్రులు సమావేశమై చర్చించారు.

ఈ సమావేశం ఇరువురి ముఖ్యమంత్రుల మధ్య సౌహార్దపూర్వక వాతావరణంలో జరిగిందని తెలుస్తున్నది.

ఆంధ్ర ఆర్థిక సర్వే

1971 మే 12 న విడుదల

హైదరాబాద్, మే 7— ఆంధ్రప్రదేశ్ ఆర్థిక సర్వే 1971 మే 12 వ తేదీన విడుదలవుతుంది.

ఆర్థిక సర్వే ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. ఎస్. ఎస్. ఎస్

రాష్ట్ర స్థాయి నాయకుల అధికార గుత్తాధిపత్యం

కొత్త కాంగ్రెస్ పి.సి.సి. అధ్యక్ష, కార్యదర్శుల సమావేశంలో పలువురు సభ్యుల విమర్శ

న్యూఢిల్లీ, మే 6—

రాష్ట్ర స్థాయిలో పార్టీ నాయకత్వం అధికారం మొత్తాన్ని స్వంతం చేసుకోవాలని ప్రయత్నించే ధోరణిని అధికార కాంగ్రెస్ పి. సి. సి. అధ్యక్ష కార్యదర్శుల సమావేశంలో పలువురు విమర్శించారు. పార్టీ నిర్మాణంలో విప్లవాత్మకమైన మార్పులు అవసరమని మాజీ మంత్రి శ్రీ మాలవీయ సూచించారు.

పక్షంలందరు ఒకరి తరువాత ఒకరు, దిగువస్థాయిలో సంస్థను పటిష్ఠం చేసే నిమిత్తం అధికార వికేంద్రీకరణ జరపడం అవసరమని సూచించారు.

పార్టీ ప్రాథమిక శాఖల అధికారాలను తగ్గించడంవల్ల మాజీ కేంద్ర పెట్రోలియం మంత్రి శ్రీ కె. డి. మాలవీయ ఉత్తర ప్రదేశ్‌కు చెందిన శ్రీ త్రిలోక్ సింగ్ అందోళన వెలిబుచ్చారు.

పార్టీ పోలిటిబ్యూరో సంస్థేతర్ని నలుగురికి తెలియజెప్పే నిమిత్తం నుశిక్షితులైన కార్యకర్తలను తయారుచేయాలని శ్రీ మాలవీయ విజ్ఞప్తిచేశారు.

పార్టీ పార్లమెంటు సభ్యులు, లెజిస్లేటర్స్ స్థానికసంస్థల పల్లు చూపుతున్న నిర్లిప్త వైఖరిగురించి పలువురు పక్షాలు విమర్శించారు. పార్టీ ఘంట్రులు ఎక్కడికి వెళ్ళినా అక్కడి కార్యాలయాన్ని సందర్శించటం ఒక అలవాటుగా చేసికోవాలని పలువురు కోరారు.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీచే ప్రారంభింపబడిన ఈ సమావేశం ఆరు గంటలపాటు సంస్థాగత వ్యవహారాలను చర్చించింది.

వివిధ జిల్లా పార్టీ శాఖలనుంచి నాలుగు వందల మంది ప్రతినిధులు హాజరైన ఈ సమావేశానికి ఆర్థిక మంత్రి శ్రీ చవాన్, రక్షణ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్, విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణసింగ్ ప్రభృతులు హాజరయారు.

ఎన్నికల విజయం తరువాత కాంగ్రెసు జింధారవి తెలుస్తున్నది.

పార్టీలో ప్రబలిన నిర్లిప్తతవల్ల శ్రీ మాలవీయ ఆందోళన వ్యక్తం చేశారు.

పరాజయాన్ని మర్చిపోవడానికి ప్రయత్నిస్తున్న అభివృద్ధి నిరోధక శక్తులు ఏ క్షణంలో అయినా తిరిగి దాడిచేయవచ్చునన్న విషయం విస్మరించరాదని ఆయన హెచ్చరించారు.

నంద్యాల-గుంటూరు రైలుకు ప్రమాదం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మే 6— దక్షిణ మధ్య రైల్వేలోని దిగువమెట్ట, గిద్దలూరు స్టేషన్ల మధ్య నంద్యాల—గుంటూరు ప్రయాణీకుల రైలు ఇంజన్, నాలుగు బోగీలు పట్టాలు తప్పినవి.

ఈ సందర్భంగా ఎవరికి గాయాలు తగలలేదని దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు.

ఈ ప్రమాదంవల్ల రైళ్ళ రాకపోకలకు స్వల్పంగా అంతరాయం కలిగింది.

1969-70 సంవత్సరానికి ఉత్తమ క్రీడాకారుడుగా ఎన్నికైన హవల్దార్ భీమ్‌సింగ్‌కు "కన్వర్ జస్వంత్ సింగ్ ట్రోఫీ"ని బహూకరిస్తున్న సాయుధ దళాల అధిపతి జనరల్ మానెక్ షా

ఆర్.టి.సి. సూపర్ వైజర్ల సంఘం నూతన కార్యవర్గం

విజయవాడ, మే 6— ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ సూపర్ వైజర్ల సంఘం 15 వ వార్షిక సర్వసభ్య సమావేశం నిన్న ఇక్కడ జరిగింది.

శ్రీ ఎస్. ఆర్. కృష్ణ అధ్యక్షులుగా కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

శ్రీ కె. నరసింహారావు ఉపాధ్యక్షునిగాను శ్రీ డి. సుదర్శనరావు ప్రధాన కార్యదర్శిగాను, శ్రీ చలపతిరావు సంయుక్త కార్యదర్శిగాను, శ్రీ ఎస్. ఆనంద స్వరూప్ కోశాధికారిగాను, శ్రీ జె. కేశవ గోపాల్ ప్రచార కార్యదర్శిగాను, శ్రీ కె. వి. హెచ్. బెనర్జీ విద్యాహక కార్యదర్శిగాను ఎన్నికయారు.

వేతనాలకు సంబంధించిన ప్రతిపాదనలను అమోదించాలని కోరుతూ ఒక తీర్మానం చేశారు.

పమ్మె చేస్తున్న ఎస్. జి. ఓ.ల పట్ల సానుభూతి తెలుపుతూ, సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వాన్నికోరుతూ మరొక తీర్మానం చేశారు.

గుజరాత్‌లో శాంతియుత సత్యాగ్రహ కార్యక్రమం

న్యాయసమ్మతమైన కోర్కెల సాధనకు చేపట్టాలని శ్రీ మురార్జీ దేశాయ్ విజ్ఞప్తి

అహమ్మదాబాద్, మే 6—

న్యాయసమ్మతమైన హక్కుల సాధనకు గుజరాత్ ప్రజలు శాంతియుత సత్యాగ్రహాన్ని ప్రారంభించాలని పాత కాంగ్రెసు నాయకుడు శ్రీ మురార్జీదేశాయ్ నేడు విజ్ఞప్తి చేశారు.

సహజ వాయువుల ధరలను పెంచాలని కమిషన్ చేసిన నిర్ణయంపై శ్రీ దేశాయ్ వ్యాఖ్యానిస్తూ, సత్యాగ్రహం ఒక్కటే గుజరాత్ ప్రజలను వేధిస్తున్న సమస్యల పరిష్కారానికి మార్గమని అన్నారు.

గుజరాత్ ప్రభుత్వాన్ని, తన వినియోగదార్లను సంప్రతించకుండా సహజవాయువుల కమిషన్, ధరలను పెంచడం అక్రమమని ఆయన విమర్శించారు. ఈ రూపంలో గుజరాత్‌కు పెద్ద అన్యాయం జరిగిందనిఅన్నారు.

గుజరాత్ ప్రజలు కోరిన పక్షంలో ఇట్టి సత్యాగ్రహానికి తాను నాయకత్వం వహించగలనని ఆయన అన్నారు.

న్యాయసమ్మతమైన ఈ హక్కుల సాధనకు ప్రజలలో ఆగ్రహభావం పెంపొందిందాలని ఆయన అన్నారు.

అఖూరా సమీపంలో భీషణ సమరం

గంగాసాగర్, ఉజ్జెయిన్‌సర్ ప్రాంతాలు బంగ్లా విమోచన దళాల కైవసం

అగర్తలా, మే 6—

కొమిల్లా జిల్లాలో కీలకమైన అఖూరాపై తిరిగి ఆధిపత్యం సంపాదించడానికి బంగ్లాదేశ్ విమోచన దళాలు నేడు ప్రయత్నించడంతో ఆ ప్రాంతంలో పాక్ సైనికులతో భీకరమైనపోరాటం ప్రారంభమయింది.

మైమెన్‌సింగ్, సిల్హెట్ జిల్లాలను, అగ్నేయ జిల్లాలు నౌఖాలీ, చిటగాంగ్‌లతో కలిపే ప్రధాన రైల్వే జంక్షన్ అఖూరాకు సమీపంలోని గంగాసాగర్, ఉజ్జెయిన్‌సర్‌పై విమోచన దళాలు ఆధిపత్యం సంపాదించినవని ముక్తిఫౌజ్ కమాండర్ ఒకరు చెప్పారు.

అఖూరా ప్రాంతంలో జరిగిన పెక్కు సంఘర్షణలలో మొత్తం 120 మంది పాకిస్తాన్ సైనికులు మరణించారని ఆయన చెప్పారు.

పశ్చిమ బంగ్లాదేశ్‌లో విమోచన దళాలు పాక్ సైనికులపై మెరుపుదాడులు జరిపి 35 మందిని చంపారని, అతిముఖ్యమైన రెండు రోడ్డు, రైలు వంతెనలను కూల్చివేశారని ఆయన చెప్పారు.

నిన్న అఖూరా ప్రాంతంలో మూడు వైపులనుంచి విముక్తిదళాలు జరిపిన దాడిలో పాకిస్తాన్ సేనలు భారీనష్టం పొందినవని కమాండర్ చెప్పారు.

అఖూరాకు ఉత్తరంగా ఒక గ్రామంలో పాకిస్తాన్ సాయుధ దళాలపై దాడి జరగగా కనీసం పదిమంది సైనికులు మరణించారని ముక్తిఫౌజ్ ప్రతినిధి చెప్పారు.

అఖూరానుంచి బంగ్లాదేశ్ సేనలను పూర్తిగా తరిమివేయాలని పాకిస్తాన్ సైన్యం గత కొద్దిరోజులుగా విశ్వప్రయత్నం చేస్తున్నదని, అయితే సాధ్యంకాలేదని ఆయన అన్నారు.

లాల్‌మనిర్‌హాట్ పట్టణంలో ముక్తిఫౌజ్ దాడికి గురిఅయిన 29 మంది పాకిస్తాన్ సైనికులు మరణించారు.

విమోచన దళాలు దుర్గాపూర్ ప్రాంతంలో రెండు రైలు రోడ్డు వంతెనలను కూల్చివేయడంతో రంగ్‌పూర్, పూర్‌బారి మధ్య రాకపోకలకు అంతరాయం కలిగిందని ఆయన చెప్పారు.

దినాజ్‌పూర్ జిల్లా మూరామోం, ప్రెంటాలా వద్ద విమోచన దళాలు జరిపిన దాడిలో నలుగురు పాకిస్తాన్ సైనికులు మరణించారు.

బారిసాల్‌కు దక్షిణంగా ద్వారకాపూర్ వద్ద పాకిస్తాన్ సైనికులతో పిండుగావున్న ఒక పడవను ముక్తిఫౌజ్ నీటిలో ముంచివేసింది.

అలుపూర్ వద్ద విమోచన గెరిల్లా దళాలకు, సైనికులకు మధ్య సంఘర్షణలు జరిగినవి.

సిల్హెట్ జిల్లాలో పాకిస్తాన్ సైన్యం రెండు గ్రామాలను తగులబెట్టింది.

వేలాది విద్యార్థుల వధ

న్యూఢిల్లీ, మే 6—మార్చి 25 వ తేదీ రాత్రి పాకిస్తాన్ సైన్యం వేలాది విద్యార్థులను చంపడం మొదలుపెట్టి నప్పటి నుంచి యూనివర్శిటీ విద్యార్థుల హత్య ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నట్టు కనబడుతున్నది.

ఏప్రిల్ 20 వ తేదీన అగర్తలా ప్రవేశించిన బంగ్లాదేశ్ విద్యార్థి యూనియన్ అధ్యక్షుడు శ్రీ నూరుల్ ఇస్లాం నేడిక్కడ పత్రికా విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తూ ఢాకా యూనివర్శిటీ హాస్టల్‌కు నిప్పుపెట్టారని, అగ్నికీలలనుంచి ప్రాణరక్షణకు బయటకు పారిపోతున్న విద్యార్థులను మెషిన్ గన్స్‌తో కాల్చివేసారని ఆయన చెప్పారు.

బంగ్లాదేశ్‌లో పాక్ సైనికుల కిరాతక కార్యలను గురించి వివరిస్తూ ఒకచోట ఇద్దరు ప్రొఫెసర్లతో సహా 14 మంది టీచర్స్‌ను వరుసగా నిలబెట్టి కాల్చివేశారు.

మార్చి 25 వ తేదీన ఒక్క ఢాకాలోనే ఒక్కరోజులో పదివేలమందిని మూకుమ్మడిగా హత్యచేశారని ఆయన చెప్పారు.

బర్మింగ్‌హామ్‌లో పాకిస్తాన్ వ్యతిరేక ప్రదర్శనలు

రెండు వేలమంది బెంగాలీలు పాల్గొన్నట్లు వార్త

బర్మింగ్‌హామ్, మే 6—వార్విక్‌షైర్ పాకిస్తాన్ జట్టుల మధ్య క్రికెట్ పోటీ విమోచన కావడానికి ముందు దాదాపు రెండువేలమంది బెంగాలీలు పాకిస్తాన్ వ్యతిరేక ప్రదర్శనలు జరిపారు.

బర్మింగ్‌హామ్‌లోని బంగ్లాదేశ్ కార్యాచరణ సంఘం అధ్యక్షుడు శ్రీ జట్లీల్ పాషా ఒక ప్రకటన చేస్తూ క్రికెట్ గ్రౌండ్ వెలువల మాత్రమే తాము ప్రదర్శనలు జరుపగలమని, క్రికెట్ ఆటకు అంతరాయం కలిగించటం మా ఉద్దేశం కాదని ఆయన అన్నారు.

ఆ ప్రదర్శనలో ఈ క్రింది వివరాలు వ్రాసిన అట్టలను ప్రదర్శించారు. "ఆట ప్రారంభించవద్దు" "యుద్ధాన్ని విలమండి" "కసాయి వాళ్ళను బహిష్కరించండి"

దౌత్య సిబ్బంది తరలింపు సమస్య

చర్చలలో ప్రతిష్టంభన తొలగనిస్థితి

న్యూఢిల్లీ, మే 6— ఢాకాలోను, కలకత్తాలోను వున్న దౌత్య సిబ్బంది తరలింపు విషయంపై భారత, పాకిస్తాన్ చర్చలలో ప్రతిష్టంభన ఇప్పటికీ తొలగలేదు.

ఈ తరలింపు నిన్ననే జరగవలసివుంది. మాజీ డిప్యూటీ హైకమిషనర్ మసూద్ మాజీ హైకమిషన్ సిబ్బందిని కలుసుకొనడానికి అవకాశమివ్వాలని కోరుతూ పాకిస్తాన్ పేచీ పెట్టడంతో ఈ కార్యక్రమం ఆలస్యమయింది.

ఢిల్లీలో నేడు ఎట్టి చర్చలు జరగలేదు. అయితే ఇస్లామాబాద్‌లో భారత హైకమిషన్ పాకిస్తాన్ విదేశాంగశాఖ మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగినట్టు తెలిసిస్తున్నది.

కాందిశీకుడుగా వచ్చిన రాజా

అగర్తలా, మే 6— తూర్పుబెంగాల్‌లోని చిటగాంగ్ కొండ ప్రాంతాలలో ప్రసిద్ధిగాంచిన మానిక్‌చరీ రాజామాంగ్ ప్రూసాయిన్ ఇప్పుడు త్రిపురలో ఒక శిబిరంలో కాందిశీకుడుగా వుంటున్నారు.

గత వారంలో బంధుబంధుసమేతంగా ఇక్కడకు వచ్చిన ఈ గిరిజన రాజా తనకు ఇండియాలో రాజకీయాశ్రయం కావాలని కోరుతూ రాష్ట్రపతికి, ప్రధానికి టెలిగ్రామ్స్ పంపారు. భారతదేశం తనకు సహకారమిచ్చి, సహాయం చేయాలని కూడా ఆయన విజ్ఞప్తిచేశారు.

అయితే, తనకు ఎట్టి సహాయం కావాలో ఈయన వివరించలేదు.

బంగ్లాదేశ్‌లో పశ్చిమ పాకిస్తాన్ సేనల భూతుక దర్యలను అరికట్టాలని కోరుతూ ఈయన సమితి కార్యదర్శి ఉథాంట్‌కు, బర్మా ప్రెసిడెంట్ నెవిన్‌కు, ఇంగ్లండ్ రాణికి, ప్రధానికి టెలిగ్రామ్స్ కూడా టెలిగ్రామ్స్ పంపారు.

బంగ్లా దౌత్య సిబ్బందితో చర్చలకు మసూదీకి సదుపాయం

కలకత్తా, మే 6— బంగ్లాదేశ్ దౌత్య సిబ్బందిని కలుసుకొనడానికి పాక్ మాజీ డిప్యూటీ హైకమిషనర్ మసూదీకి అన్ని సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఈ అవకాశాలను మసూదీ వినియోగించుకొనలేదని ఆయన అన్నారు.

అగ్రరాజ్యాల శిఖరాగ్ర సమావేశం

సమితి కార్యదర్శి ఉథాంట్ విజ్ఞప్తి

న్యూయార్క్, మే 6— అంతర్జాతీయ పరిస్థితిలో ఏర్పడిన ప్రస్తుత ప్రతిష్టంభన గురించి చర్చించే నిమిత్తం చైనాతో సహా అయిదు అగ్రరాజ్యాల శిఖరాగ్ర సమావేశం జరపాలని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ ఉథాంట్ తిరిగి విజ్ఞప్తిచేశారు.

ఈ సమావేశం మిక్కిలి ఉన్నత స్థాయిలో జరగాలని, సాధ్యమయితే దేశాల అధినేతలు పాల్గొనడం అవసరమని ఆయన విదేశీ సంబంధాల మండలి సమావేశంలో ఉథాంట్ చెప్పారు.

యూరప్ ఆర్థిక సంక్షోభం ప్రభావం

భారత రూపాయిపై వుండకపోవచ్చునట

న్యూఢిల్లీ, మే 6 — ప్రస్తుతం యూరప్‌లో వున్న తీవ్రమైన ఆర్థిక సంక్షోభం ప్రధానం భారత రూపాయిపై వుండకపోవచ్చునని ఆర్థిక శాఖ వర్గాలవారు అన్నారు.

బాన్ విదేశ మారకద్రవ్యం మార్కెట్లను మూసివేయడంలో ఏర్పడిన సంక్షోభం పెక్కు దేశాలలో మార్కెట్ల మూసివేతకు దారితీసింది.

డాలర్ సంక్షోభం

అమెరికా ఎట్టిచర్యలు గైకొన బోరట

వాషింగ్టన్, మే 6— డాలర్ సంక్షోభంలో తమ ప్రభుత్వం ఎట్టి నిర్దిష్టమైన చర్యలను గైకొనలని భావించడంలేదని అమెరికా ఆర్థిక మంత్రి జాన్‌కొన్నాల్లె నేడు ప్రకటించారు.

అయితే సంక్షోభం పరిష్కారంలో అమెరికా సహకరించగలదని ఆయన అన్నారు.

అంధులకు పునరావాసం

సరోజినీదేవి ఆసుపత్రిలో వర్క్‌షాపు ప్రారంభం

హైదరాబాద్, మే 7— అంధులకు పునరావాసం కల్పించడానికి సరోజినీదేవి కంటి ఆసుపత్రిలో త్వరలో ఒక వర్క్‌షాప్‌ను ఏర్పాటు చేస్తారు.

ఈ విషయాన్ని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శేషారెడ్డి విలేకరులకు తెలియజేశారు.

అమెరికా ప్రభుత్వ సహాయంతో ఈ వర్క్‌షాపును నెలకొల్పనున్నట్టు ఆయన వివరించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ వర్క్‌షాపు ప్రారంభ మవుతుంది.

మనిషి కంటి గుడ్డుకు ప్లాస్టిక్ కంటి పొర మార్చిడి కనీసం రెండు దశాబ్దాల వరకు ప్రత్యామ్నాయ మార్గం కాజాలదని అన్నారు.

ఢిల్లీ ఆసుపత్రిలో ప్లాస్టిక్ కంటి మార్చిడికి ఆపరేషన్ జరిగినట్టు ఇటీవల పత్రికలలో వచ్చిన వార్త మనిషి కంటి గుడ్డుకు బదులు ప్లాస్టిక్ కనుపొర ఉపయోగించవచ్చునన్న ఆశాకు కలిగిస్తుందని అన్నారు.

మిరాజ్ - కొల్హాపూర్ బ్రాడ్‌గేజ్ రైలు మార్గంపై రైళ్ళ రాకపోకలు

11 వతేదీన ప్రారంభం

హైదరాబాద్, మే 7— దక్షిణ మధ్య రైల్వేలోని మిరాజ్—కొల్హాపూర్ మీటర్ గేజ్ రైలుమార్గాన్ని బ్రాడ్‌గేజ్ రైలు మార్గంగా మార్చు చేయడం పూర్తిఅయింది. ఈ బ్రాడ్‌గేజ్ రైలుమార్గంపై రైళ్ళ రాకపోకలకు మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ ఈనెల 11 వ తేదీన ప్రారంభోత్సవం చేస్తారు. అదేరోజున మిరాజ్—కొల్హాపూర్ బ్రాడ్‌గేజ్ రైలుమార్గంపై రైళ్ళ రాకపోకలు ప్రారంభమవుతాయి.

11వ తేదీన కొల్హాపూర్‌నుంచి బొంబాయి మహాలక్ష్మి ఎక్స్‌ప్రెస్‌ను మొదటిసారిగా ఈ బ్రాడ్‌గేజ్ రైలుమార్గంపై నడుపుతారు.

కలకత్తా, మే 6— తూర్పు భారతంలోని సినిమాహాళ్ళలో ప్రదర్శనలవల్ల వసూలు అయిన మొత్తం ఏడు లక్షల రూపాయలను బంగ్లాదేశ్ సహాయ నిధికోసం సమర్పించారు.

UNION PUBLIC SERVICE COMMISSION

Advertisement No. 19

Applications are invited for undermentioned posts. Age as on 1.1.1971 must be within the prescribed age limits but is relaxable for Government servants except where otherwise specified. Upper age limit relaxable up to 45 years for certain categories of displaced persons from East Pakistan, repatriates from Burma and Ceylon, and for persons who migrated from East African countries of Kenya, Uganda and the United Republic of Tanzania. Upper age limit relaxable by five years for Scheduled Castes and Scheduled Tribes candidates. No relaxation for others save in exceptional circumstances and in no case beyond a limit of three years. Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well qualified. Higher initial pay may be granted to specially qualified and experienced candidates except where otherwise specified.

Particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Post Box No. 186, New-Delhi. Request for forms must specify name of post, advertisement number and item number and should be accompanied by self-addressed unstamped envelopes for each post at least of size 23 x 10 cms indicating thereon name of post for which forms are required. Commission may remit fee in the case of genuinely indigent and bonafide displaced persons from East Pakistan who migrated on or after 1st January, 1964, and to repatriates from Burma and Ceylon who migrated on or after 1st June, 1963 and 1st November, 1964 respectively. Separate application with separate fee required for each post. Candidates abroad may apply on plain paper if forms are not available and deposit fee with local Indian Embassy. If required, candidates must appear for personal interview. Closing date for receipt of applications with crossed Indian Postal Order for Rs. 8 (Rs. 2 for Scheduled Castes and Scheduled Tribes) 7th June, 1971 (21st June, 1971 for applicants from abroad and for those in the Andaman & Nicobar, Laccadive, Minicoy and Amindivi Islands). Treasury receipts not acceptable.

1. Seventy-eight (Including Thirty-seven Anticipated Vacancies) Assistant Aerodrome Officers, Civil Aviation Department. Pay Rs. 350—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900 after succesful completion of training for a period of eight months during which the selected candidates will be treated as apprentices and given a stipend of Rs. 150 p.m. *However, in case of permanent* Government servants pay will be regulated in accordance with the provision of F.R. 22-B(3). Age 30 years and below. Qualifications essential: A candidate must *either* be a Graduate in Engineering of a recognised university or possess equivalent qualifications, *or* possess B.A. or B.Sc. degree of a recognised university with Physics or Mathematics as one of the subjects, *or* degree or equivalent in Aeronautical Engineering, *or* hold a Commercial Pilot's Licence, *or* hold a Flight Navigator's Licence.

2. One Superintending Engineer (Mechanical), Border Roads Development Board, Ministry of Shipping & Transport. Pay Rs. 1300—60—1600—100—1800. Age 45 years and below. Not relaxable for Government servants. Qualifications essential (i) Degree in Mechanical/Automobile Engineering of a recognized university or equivalent. (ii) About twelve years' experience as Mechanical Engineer in Class I and Class II posts or in equivalent posts out of which five years should be as Executive Engineer or in posts carrying equivalent responsibilities.

3. One Professor in Mechanical Engineering, Tripura Engineering College, Government of Tripura. Pay Rs. 1100—50—1300—60—1600. Age 45 years and below. Qualifications essential (i) First class degree in Mechanical Engineering of a recognised university or equivalent. (ii) About ten years' experience in teaching, research or industry relating to Mechanical Engineering, of which at least five years must be in teaching.

4. One Professor in Mechanical Engineering, College of Military Engineering, Poona, Ministry of Defence, Pay Rs. 1100—50—1300—60—1600. Age 45 years and below. Qualifications essential (i) First class degree in Mechanical Engineering of a recognized university or equivalent. *Or* Post-graduate degree qualification in Mechanical Engineering or equivalent. (ii) About ten years' practical experience including at least two years' teaching experience.

5. One Associate Professor in Production Engineering, Punjab Engineering College, Chandigarh, Chandigarh Administration. Pay Rs. 900—50—1200/50—1600. Age 40 years and below. Qualifications essential (i) Doctorate in Production Engineering of a recognised university or equivalent with specialisation in Metal Cutting and Metal Forming or Industrial Engineering. (ii) At least three years' teaching experience of degree classes. *OR* (i) Master's degree in Production Engineering of a recognised university or equivalent with specialisation in Metal Cutting and Metal Forming or Industrial Engineering. (ii) At least five years' teaching, research, practical or design experience including at least three years' teaching experience of degree classes.

6. One Deputy Director (Fishing Harbours), Pre-Investment Survey of Fishing Harbours Project, Ministry of Food, Agriculture, Community Development & Cooperation. (Department of Agriculture). Pay Rs. 700—40—1100—50/2—1250. Age 45 years and below. Qualifications essential (i) Degree in Civil Engineering of a recognised university or equivalent. (ii) About seven years' experience of work on harbour projects, including selection of sites and planning and designing of fishing harbours.

7. One Research Officer (Civil Engineering), Planning Commission. Pay Rs. 400—40—450—30—600—35—670—EB—35—950. Age 30 years and below. Qualifications essential (i) Degree in Civil Engineering of a recognised university or equivalent. (ii) About three years' experience in Irrigation Engineering or allied field. (iii) Good knowledge of technical and economic aspects of water development projects.

8. One Assistant Professor in Metallurgy, Punjab Engineering College, Chandigarh, Chandigarh Administration. Pay Rs. 400—30—700/40—1100. Age 40 years and below. Qualifications essential: First class B.Sc. Engineering degree in Metallurgy of a recognized university or equivalent with specialization. *Or* Second class B.Sc. Engineering degree in Metallurgy of a recognised university or equivalent with at least two years' experience of teaching degree classes.

9. Two Scientific Officers, Civil Aviation Department, Ministry of Tourism & Civil Aviation. Pay Rs. 400—40—800—50—950. Age 35 years and below. Qualifications essential (i) Degree in Mechanical/Aeronautical Engineering of a recognized university or equivalent. *Or* First class Bachelor's degree with Physics or Mathematics of a recognised university or equivalent. (ii) Practical experience in the design department of an aircraft factory or aeronautical research and development organisation.

10. One Assistant Engineer, Deep Sea Fishing Station, Bombay, Ministry of Food, Agriculture, Community Development & Cooperation. Pay Rs. 400—40—450—30—600—35—670—EB—35—950. Age 35 years and below. Not relaxable for Government servants. Qualifications essential (i) Degree in Mechanical or Marine Engineering of a recognised Indian or foreign university. (ii) Knowledge of diesel engines.

11. One Senior Scientific Officer, Grade II, Instruments Research & Development Establishment, Dehra Dun, Ministry of Defence. Pay Rs. 400—40—800—50—950. Age preferably below 30 years. Qualifications essential (i) Second class degree in Mechanical Engineering of a recognised university or equivalent. (ii) About two years' experience in one or more of the following fields: (a) Gyroscopic instruments, (b) Fire techniques and instrumentation, (c) Industrial design.

12. Two Assistant Electrical & Mechanical Officers, Civil Aviation Department, Ministry of Tourism & Civil Aviation. Pay Rs. 400—40—450—30—600—35—670—EB—35—950. Age 35 years and below. Qualifications essential (i) Degree in Electrical or Mechanical Engineering of a recognised university or equivalent. (ii) About three years' experience in an automobile repair workshop of repute and in the running-maintenance, repairs and testing of mechanical equipments such as motor vehicles of all types, crash fire tenders, mobile floodlights etc. (iii) Familiarity with the design, installation, running-maintenance, repairs and testing of electrical machinery and equipment.

13. Two Extra Assistant Directors (Maintenance), Directorate of Coordination (Police Wireless), Ministry of Home Affairs. Pay Rs. 350—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900. Age 30 years and below. Qualifications essential: Degree in Telecommunication Engineering or in Electrical Engineering with Telecommunication Engineering as special subject. *Or* Master's degree in Applied Physics with Wireless as special subject.

14. One Senior Research Officer (Ordinary Grade), Ministry of Food, Agriculture, Community Development & Cooperation (Department of Agriculture). Pay Rs. 700—30—1250. Age 40 years and below. Qualifications essential (i) At least second class Master's degree in Chemistry / Bio-Chemistry / Physics of a recognised university or equivalent. *Or* Degree in Chemical Engineering of a recognised university or equivalent. (ii) About five years' research experience in any aspect of wood preservation, including the properties.

15. One Junior Scientific Officer for Institute of Nuclear Medicine & Allied Sciences, Delhi, Ministry of Defence. Pay Rs. 350—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900. Age preferably below 30 years. Qualifications essential: Second class Master's degree in Physical/Inorganic Chemistry of a recognised university or equivalent.

16. Sixteen (plus Twenty Anticipated) Professional Assistants, India Meteorological Department. Pay Rs. 325—15—475—EB—20—575. Age 30 years and below. Qualifications essential: Second class M.Sc. degree in any of the following subjects: Meteorology, Physics, Statistics, Mathematics, Applied Physics, Geophysics (Candidates with Geophysics should have studied one of the following subjects: Meteorology, Hydrology, Oceanography, Geomagnetism, Seismology). *Or* Second class M.Sc. degree in Physics with specialisation in Radio Physics or Electronics or Telecommunications. *Or* Second class degree in Engineering or diploma in Telecommunication Engineering with three years' practical experience in supervisory capacity in a recognised workshop or equivalent qualifications.

17. One Reader in Political Science, Indian Cooperation Mission, Nepal, Ministry of External Affairs. Pay Rs. 700—40—1100, plus special allowances as admissible in Nepal. Age 45 years and below. Qualifications essential (i) Second class Master's degree in Political Science of a recognised university or equivalent. (ii) About eight years' teaching experience of which at least three years should be at the post-graduate level and should have specialised in political theory.

18. One Deputy Director of Exhibitions, Directorate of Exhibitions, Ministry of Foreign Trade. Pay Rs. 700—40—1100—50/2—1250. Age 40 years and below. Qualifications essential (i) Degree of a recognized university. (ii) About five years' experience in responsible capacity in commercial firm or Government department connected with trade and/or commercial publicity, including experience of designing and organising stalls and exhibitions.

19. One Deputy Director, Bureau of Public Enterprises, Ministry of Finance. Pay Rs. 700—40—1100—50/2—1250. Age 40 years and below. Qualifications essential (i) Master's degree in Mathematics / Economics / Statistics / Commerce or in Business Management of a recognised university/institution or equivalent. (ii) About five years' experience in dealing with problems relating to public enterprises, particularly in the fields of management and administration, organisation, evaluation of performance, etc. (iii) Knowledge of modern methods and techniques of management, e.g., operation research, project planning and analysis, programming and reporting in business and industrial establishments, etc.

20. One Officer Incharge (Vital Statistics), Municipal Corporation of Delhi. Pay Rs. 400—40—450—30—600—35—670—EB—35—950. Age 35 years and below. Relaxable for Government servants and employees of the Municipal Corporation of Delhi. Qualifications essential (i) Master's degree in Statistics or in Mathematics/Economics/Commerce (with Statistics) of a recognised university or equivalent. *Or* Degree of a recognised university with Statistics/Mathematics/Economics as a subject *plus* a recognised diploma obtained after at least two years' post-graduate training in Statistics. (ii) About three years' experience in collection, tabulation and analysis of statistical data.

21. One Console Operator, Electronic Computer Centre, Programme Evaluation Organisation, Planning Commission. Pay Rs. 325—15—475—EB—20—575. Age 35 years and below. Qualifications essential (i) Degree in Statistics, Mathematics, Science or Economics of a recognised university or equivalent. (ii) Experience of mechanical computations/analytical statistical work in a Government office/recognised institute or business concern of repute.

22. Twenty-six Technical Assistants (Research & Development/General Duties), Armed Forces Headquarters & Inter Service Organisation, Ministry of Defence. Pay Rs. 200—250—10—290—15—320—EB—15—425—EB—15—530. Age 30 years and below. Qualifications essential: Master's degree in Mathematics/Mathematical Statistics of a recognised university or equivalent. Preference will be given to those who offered one of following as optional papers for their Master's degree examination: Modern Algebra, Matrices, Theory of Numbers, Theory of Groups or Probability.

23. One Medical Specialist, Ministry of Health, Family Planning, Works, Housing & Urban Developments. Specialists' Grade of Central Health Service, Class I. Pay Rs. 600—40—1000—EB—50—1300 plus non-practising allowance @ 50% of pay subject to a maximum of Rs. 600 p.m. Age 50 years and below. Qualifications essential (i) A recognised medical qualification included in the First or Second Schedule or Part II of the Third Schedule (other than licentiate qualifications) to the Indian Medical Council Act, 1956. Holders of educational qualifications included in Part II of the Third Schedule should also fulfil the conditions stipulated in Section 13(3) of the Indian Medical Council Act, 1956. (ii) Post-graduate qualifications in Medicine e.g. M.D., M.R.C.P., Ph.D. (Medical), M.Sc. (Medical), M.Sc. (Medicine) (Nagpur), L.Med. (Dublin) or equivalent. (iii) At least three years' work in a responsible position connected with speciality for post-graduate degree holders, or at least five years' work in a responsible position connected with the speciality for post-graduate diploma holders.

560 (6) / 71

బంగ్లాదేశ్ సమస్యపై ప్రపంచ సదస్సు

బొంబాయి, మే 6— సంయుక్త సోషలిస్ట్ పార్టీ బంగ్లాదేశ్ సమస్యపై ఏర్పాటు చేయతలపెట్టిన ప్రపంచ సదస్సు సెప్టెంబర్ రెండవ అర్థభాగంలో న్యూఢిల్లీలో జరుగుతుంది.

భారత దేశంలోని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రజా నాయకులతో కూడి వుండే సన్నాహక సంఘానికి శ్రీ జయప్రకాశ్‌నారాయణ్ అధ్యక్షత వహించడానికి అంగీకరించారని ఎస్. ఎస్. పి. కార్యదర్శి శ్రీ జార్జి ఫెర్నాండెజ్ చెప్పారు.

పశ్చిమ పాకిస్తాన్‌లోని తూర్పు పాకిస్తానీలపై ప్రతీకార చర్యలు

—ఇస్లామాబాద్ అధికారుల హెచ్చరిక

కరాచీ, మే 6—

తూర్పు బెంగాల్‌లో పశ్చిమ పాకిస్తానీల హత్యలను గురించి ఇక్కడకు వార్తలు అందుతున్న దృష్ట్యా పశ్చిమ పాకిస్తాన్‌లో నివసిస్తున్న తూర్పు పాకిస్తానీలపై ప్రతీకార చర్యలు గైకొనే సూచనలు కానవస్తున్నందువల్ల తాము ఆందోళన చెందుతున్నట్టు పాక్ అధికారులు చెప్పారు.

"మరణాలను" పొల్చడిన తూర్పు పాకిస్తానీలను అరెస్టు చేయవలసిందిగా మితవాద మత నాయకుడు శ్రీ మౌలానా అబుల్ ఆలీ మౌదూది చేసిన ప్రకటన రెచ్చగొట్టేదిగా వున్నదని చ

'మా కోర్కెలు తక్షణం అంగీకరించాలి'

నెల్లూరు జిల్లా కలెక్టరుకు కోవూరు తాలూకా గ్రామ అధికారుల లేఖలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, మే 7— నెల్లూరు జిల్లా కోవూరు తాలూకాలోని 85 మంది గ్రామాధికారులు వ్రాసిన విరసన లేఖలను కోవూరు తహశీలు దారికి, జిల్లా కలెక్టరుకు తాలూకా గ్రామాధికారుల సంఘ అధ్యక్షుడు శ్రీ, ఆర్. వి. రంగారావు విడివిడిగా అందజేశారు

తమ కోర్కెలను తక్షణం అమోదించాలని వారా లేఖలలో కోరారు.

సివిల్ ఏరోడ్రోం

విశాఖపట్టణం

గడ్డికోత మరియు తీసివేయు హక్కులు (సుమారు 318 హెక్టార్లు) కొలుకుగాను బహిరంగ వేలము విశాఖపట్టణం ఏరోడ్రోమ్ ఆఫీసరువారి కార్యాలయమువద్ద 17-5-71 తేదీ ఉదయం గం. 11.00 లకు జరుపబడును. కొలు కాలము కంట్రాక్టు తేదీ నుండి 31-5-1972 వరకు అయివున్నదిపాట మొత్తములో 25% కు సమానమైన సొమ్ము సెక్యూరిటి డిపాజిట్ తోపాటు అత్యధిక పాటలో 50% నగదుగాచెల్లించాలి. ఎకారణము లేకుండానే ఏ పాటనైనా లేదా అన్ని పాటలను నిరాకరించు అధికారము కలిగియున్న కాంపిటెంట్ అధికారి నుండి తుది అప్రూవల్ చేరిన విమ్మట మిగతా సొమ్ము చెల్లించాలి ఇతర షరతులు మరియు వివరాలు ఏరోడ్రోం ఆఫీసర్, విశాఖపట్టణంవారి నుండి వారి కార్యాలయము పనిచేయు ఏ రోజునైనా ఉ॥ గం. 10.00 లు మరియు సాయంత్రం గం. 5.00 ల మధ్య పొందవచ్చును.

davp- 621 (22)/ 71

తంతి తపాల శాఖ

పోస్టుమాస్టర్ జనరల్ హైదరాబాద్, మరియు డైరెక్టర్ కొ అగ్రియల్ కెమికల్ ప్రొడక్ట్సు హైదరాబాద్ కార్యాలయములలో మూడు స్టెనోగ్రాఫ్ల ఉద్యోగములకు దరఖాస్తులు కోరబడుచున్నవి. ఉద్యోగములు శాశ్వతములు. అయితే శాశ్వతము కావచ్చును. హైదరాబాద్‌లో 8-8-71 న జరుగు కాంపిటేటివ్ పరీక్షనుబట్టి వెలక్షను జరుగుతుంది. జీతము 130-5-160-8-200-EB 8-256-E-B-8-280-10-300 అ వైన మామూలు అలవెన్సులు.

విద్యార్హతలు :- (ఎ) కాలేజీ కోర్సునకు లేదా రాష్ట్ర ప్రభుత్వం క్రింద క్లరికల్ సర్వీసునకు అర్హత మెట్రిక్యులేషన్ లేక దానికి సమానమైనది ప్లాస్‌కావాలి (బి) షార్టుహాండ్‌లో నిమిషమునకు వందమాటలు, టైపురైటింగులో నిమిషమునకు 40 మాటలు వేగము కలిగియుండాలి.

వయస్సు: 1-7-71 నాటికి 18 నుంచి 24 సంవత్సరముల మధ్య వుండాలి. షెడ్యూల్డ్ కులములు/జాతుల అభ్యర్థుల విషయంలో గరిష్ఠ వయోపరిమితిలో 5 సంవత్సరములు సడలింపులుండును దరఖాస్తు ఫారములతో పాటు సప్లయిచేయబడే "అభ్యర్థులకు సూచనలు" అన్నదాని తెలియపర్చినటు ఇతర కేటగిరీలకు కూడా వయోపరిమితిలో సడలింపులుండును. ఇన్‌స్ట్రక్షన్సుతో సహా దరఖాస్తు ఫారములకు రు. 1/- విలువగల క్రాస్ చేయబడిన పోస్టలు అర్డరు (పోస్టుమాస్టరు జనరలి, హైదరాబాద్‌కు చెల్లింపు అయ్యేలా) లేదా రు. 1/-కు సరిపడు రశీదు ఏ పోస్టాఫీసు నుంచి అయినా తీసుకొని పంపి పోస్టుమాస్టర్ జనరలి, హైదరాబాద్-1 వారి నుండి పొందవచ్చును. అభ్యర్థియొక్క పేరు, చిరునామా పూర్తిగా ఇవ్వవలయును. షెడ్యూల్డు కులము/షెడ్యూల్డు జాతి అభ్యర్థులకు దరఖాస్తు ఫీజు 25 పైసలుమాత్రమే. దరఖాస్తు ఫారములకు ఎగువకోసే అభ్యర్థన లతోపాటు స్వంత చిరునామా కరిగిన 10 × 22 సెం.మీ. కవరు పంపాలి.

దరఖాస్తులు నిర్దిష్ట ఫారములో పోస్టుమాస్టరు జనరల్, హైదరాబాద్-1 వారికి పంపాలి. దానితోపాటుగా రు.4/-(షెడ్యూల్డు కులము/జాతుల అభ్యర్థులకు రు. 1/-) క్రాస్ చేయబడిన పోస్టలు అర్డరు లేక ఏ పోస్టాఫీసులో అయినా చెల్లించిన నగదు రశీదు పంపాలి ఈ దరఖాస్తులు సమీపం

వున్న ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజీల ద్వారా పంపాలి.

మనీ ఆర్డర్లు అంగీకరించబడవు

దరఖాస్తు రుసుములు సప్లయిచేయుటకు ఆఖరు తేదీ 29-5-1971. ఎంప్లాయిమెంట ఎక్స్చేంజీల ద్వారా దరఖాస్తులు స్వీకరించుటకు ఆఖరు తేదీ 11-6-1971.

davp 10 90/71

ఎన్. జి. ఓ. ల సమ్మెకు మద్దతుగా పెక్కుచోట్ల సభలు, ప్రదర్శనలు

నెల్లూరు, మే 7— రాష్ట్రంలోని నాలున్నర లక్షమంది ఉద్యోగులు గత 26 రోజులనుంచి సమ్మె చేస్తున్నప్పటికి రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకొనకపోవడంవల్ల తీవ్ర విరసన తెలియజేస్తూ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ పరిషత్ అధ్యక్షుడు శ్రీ సి. జి. కృష్ణారావు ఒక ప్రకటన చేశారు.

ఈ విషయంలో వారిపై ప్రభుత్వం జోక్యం చేసుకొని సమస్య పరిష్కారానికి ముఖ్యమంత్రిపై వత్తిడి తీసుకొనిరావాలని ఆయన ఒక ప్రత్యేక ప్రకటనలో రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరికి, ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధికి విజ్ఞప్తి చేశారు.

చిత్తూరులో సభ

చిత్తూరు, మే 7-రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సమ్మెకు రాష్ట్ర ప్రభుత్వానిదే పూర్తి బాధ్యత అని మొన్న ఇక్కడ జిల్లా ఎన్.జి.ఓల కార్యాలయంలో జరిగిన బహిరంగ సభలో శ్రీ సి.వి. సిద్దయ్యమూర్తి విమర్శించారు.

సభకు శ్రీ నారాయణమూర్తి అధ్యక్షత వహించారు. జిల్లా ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు శ్రీ జయరాం, జిల్లా ఎన్.జి.ఓ.ల సంఘం కార్యదర్శి శ్రీ హరిసింగ్ ప్రసంగించారు.

నంద్యాలలో ఎన్.జి.ఓ.ల సభ

రాష్ట్ర శాసనమండలి సభ్యులు శ్రీ విజయ రామరాజు ప్రభృతులు నిన్న ఇక్కడ జరిగిన ఎన్ జి.ఓ.ల బహిరంగసభలో ప్రసంగించారు.

"అంతకు ముందు ఎన్. జి. ఓ. లు పెద్ద ఊరేగింపుగా పట్టణ ముఖ్యవీధులలో నినాదాలు చేస్తూ తిరిగారు.

స్థానిక కలెక్టర్ కార్యాలయం వద్ద, కాలూకా ఆఫీసువద్ద కొంతసేపు ధరణ కార్యక్రమం కొనసాగించారు.

ఇటీవల స్థానిక మోటారువెహికల్ ఇన్స్పెక్టర్ వారి బృందం కూడా సమ్మెలో చేరారు.

నంద్యాలలో నూటికి నూరు వంతుల మంది ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నట్టు ఉద్యోగుల కార్యావరణ సంఘం కన్వీనర్ శ్రీ కె రాఘవేంద్రరావు వెలియజేశారు.

సారవకోట సమితి మాజీ అధ్యక్షుని విజ్ఞప్తి

పాతపట్నం, మే 7— ఎన్. జి. ఓ. లు గత 26 రోజులుగా సమ్మె చేస్తున్నందువల్ల ప్రజలు పెక్కు ఇబ్బందులకు గురి అవుతున్నారని. అందువల్ల ప్రభుత్వం తన మొండి వైఖరిని విడనాడి ఎన్.జి.ఓ.లతో సంప్రతింపులు జరిపి పరిష్కార మార్గం కనుగొనాలని సారవకోట పంచాయతీ మాజీ అధ్యక్షుడు శ్రీ వి. డి. రాజారావురెడ్డి సారవకోట ఎంచాయతీ సమితి ఉపాధ్యక్షుడు శ్రీ డి. నారాయణరావు, జిల్లా స్వతంత్రపార్టీ సహాయ కార్యదర్శి శ్రీ పైల సుబ్బారావు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

టెక్కలిలో

శ్రీకాకుళం జిల్లా టెక్కలి తాలూకా ఎన్. జి. ఓలలో 98 శాతం 11 వ తేదీనుంచి నిరవధికంగా సమ్మె చేస్తున్నారు.

ముక్తేశ్వరం

ప్రభుత్వోద్యోగుల నిరవధిక సమ్మె సందర్భంగా తూర్పుగోదావరిజిల్లా ముక్తేశ్వరంలో ఇటీవల శ్రీ ఎన్. అప్పారావు అధ్యక్షతన బహిరంగసభ జరిగింది.

సమ్మె బలపరుస్తూ శ్రీయుతులు అన్నారి వెంకటస్వామి, ఎన్. ఈశ్వరరావు, సిహెచ్. నాగేశ్వరరావు, వి. ఎన్. హనుమంతరావు. కె. ప్రభాకరరావు, డి. సూర్యప్రకాశరావు, ఎన్. రామారావు ప్రభృతులు ప్రసంగించారు.

అనపర్తిలో ప్రదర్శన

రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సమ్మెను బలపరుస్తూ అనపర్తిలోని ఆంధ్రబ్యాంకి, సేట్ బ్యాంకి ఉద్యోగులు మొన్న సమ్మె చేశారు.

పట్టణంలో హర్తాళ్ జరిగింది. ఆ తరువాత డాక్టర్ ఎన్. సిహెచ్. జగన్నాధ చార్యులు అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో శ్రీ ఎం. వీరభద్రరావు, శ్రీ పి. బాపిరాజు ప్రభృతులు ప్రసంగించారు. శ్రీ వై. ఏకాంబరం స్వాగతం చెప్పగా, శ్రీ కె. వి. ఎల్. నరసింహారావు వందన సమర్పణ చేశారు.

రాజమండ్రిలో సభ

రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సమ్మెను బలపరుస్తూ రాజమండ్రిలో మొన్న బహిరంగ సభ జరిగింది. ఈ సభలో ప్రజాపార్టీ కాకార్యదర్శి శ్రీ జనార్దనరావు. శ్రీ వై. వెంకటేశ్వరరావు ప్రసంగించారు. శ్రీ జి. రామలింగేశ్వరరావు అధ్యక్షత వహించారు.

ఆంధ్ర సమితి అధ్యక్షుని విజ్ఞప్తి

హైదరాబాద్, మే 7— ఎన్. జి. ఓ. ల సమ్మె పరిష్కారానికి అతీతమైన సమస్య కాదని, దేశక్షేమాన్ని ప్రభుత్వం, ఉద్యోగులు గుర్తించుకొనినట్టయితే వరస్పర అవగాహనతో దర్పలు ఇమువుకొనాలని హైదరాబాద్ ఆంధ్ర సమితి అధ్యక్షుడు శ్రీ ఎన్. ఎల్. చెన్నకేశవరావు నిన్న ఒక ప్రకటనలో సూచించారు.

రాష్ట్ర హైకోర్టు సిబ్బంది సంఘం నాయకుని విమర్శ

ప్రజాస్వామ్యం స్థాయికి అతి తక్కువ ధోరణిలో రాష్ట్ర మంత్రులు ఉద్యోగుల సమ్మెపట్ల చేస్తున్న వ్యాఖ్యలను హైకోర్టు సిబ్బంది సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ సమ్మెట నారాయణరావు నిన్న ఒక ప్రకటనలో విమర్శించారు.

మంత్రుల ఈ ధోరణివల్ల ఉద్యోగులు, ప్రభుత్వం మధ్య సత్సంబంధాలు వుండవని విమర్శించారు.

సాలూరులో ఎం. ఎల్. ఏ. ఇంటివద్ద ధరణ

సాలూరు, మే 7— ఎన్. జి. ఓ. ల సంఘ కార్యదర్శి శ్రీ పి గుంపస్వామి నాయుడత్వాన ఉద్యోగులు నిన్న సాయంత్రం ఇక్కడ శాసనసభ్యుని ఇంటివద్ద రెండు గంటలపాటు ధరణ జరిపారు తర్వాత జరిగిన ఉద్యోగుల జాయింటు కౌన్సిల్ సమావేశానికి కన్వీనరు శ్రీ కాశీపతిరావు అధ్యక్షత వహించారు. సమావేశంలో శ్రీయుతులు ఆర్. శ్రీనివాసరావు, బోయన రాజయ్య (శాసన సభ్యుడు) కె.వి. నారాయణదొర, కె. వీరన్న మాట్లాడారు.

ఒంగోలులో ఉద్యోగుల నిరాహారదీక్షలు

ఒంగోలు, మే 7— ఒంగోలు జిల్లా కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఒంగోలు ఎన్.జి.ఓ.లు, ఒక ఉపాధ్యాయుడు ఈ నెల నాలుగవ తేదీనుంచి వంతులవారి నిరాహార దీక్షలు కొనసాగిస్తున్నారు.

రాజమండ్రిలో టెలిగ్రాఫ్ ఇంజనీరింగ్ శాఖ ఉద్యోగుల ప్రదర్శన

రాజమండ్రి, మే 7—రాజమండ్రిలోని టెలిగ్రాఫ్ ఇంజనీరింగు శాఖలోని 50 మంది ఉద్యోగులు, రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సమ్మెను బలపరుస్తూ నిన్న ఇక్కడ టెలిఫోన్ ఎక్స్చేంజివద్ద నినాదాలు చేశారు.

అంతకుముందు వారు తమ ఓవర్‌టైమ్ అలవెన్సులు వెంటనే చెల్లించాలని కోరుతూ ప్రదర్శన జరిపారు.

అరకు లోయలో ఉద్యోగుల నిరశన దీక్షలు

అరకులోయ, మే 7—అరకులోయలోని ఉద్యోగులు స్థానిక పంచాయతీ సమితి కార్యాలయం వద్ద వంతులవారి నిరాహార దీక్షలు నిన్న తేదీ నుంచి ప్రారంభించారు. రోజూ 12 మంది ఉద్యోగులు దీక్షలో పాల్గొంటున్నారు.

రాష్ట్ర ఎన్. జి. ఓ. ల నాయకుని పర్యటన

శ్రీకాకుళం, మే 7— రాష్ట్ర ఎన్. జి. ఓ. ల సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ ఆర్. శ్రీనివాసరావు ఈ నెల 5, 6 తేదీలలో శ్రీకాకుళం జిల్లాలోని వివిధ ప్రాంతాలలో పర్యటించి సమ్మె పరిస్థితిని పరిశీలించారు. జిల్లా ఎన్. జి. ఓ.ల సంఘ అధ్యక్షుడు శ్రీ వీరన్న అయనవెంట వున్నాడు. ఈ నెల 12వ తేదీలోగా ఉద్యోగుల సమస్యను సానుకూలంగా పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతూ శ్రీ ఆర్. శ్రీనివాసరావు ఒక ప్రకటన చేశారు.

కనిగిరిలో ధరణ

కనిగిరి, మే 7—స్థానిక తాలూకా ఆఫీసువద్ద ఉద్యోగులు ఈ నెల 4వ ధరణ జరిపారు.

కొవ్వూరులో

కొవ్వూరు, మే 7— కొవ్వూరులోని బ్యాంకి ఉద్యోగులు, ప్రభుత్వోద్యోగుల సమ్మె పట్ల సానుభూతి తెలుపుతూ ఈ నెల 4వ తేదీ ఉదయం రెండు గంటలపాటు లాంఛన సమ్మె చేశారు.

ఆర్యాపురం అర్బన్ బ్యాంకి స్వర్ణోత్సవం హోలు

కలెక్టరుచే ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, మే7— స్థానిక ఆర్యాపురం కోవరేటివ్ అర్బన్ బ్యాంకు ఆవరణలో 14 వేల రూపాయల వ్యయంతో నిర్మించిన స్వర్ణోత్సవం హోలును నిన్న తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్. మాలకొండయ్య ప్రారంభోత్సవం చేస్తూ 52 సంవత్సరాలుగా బ్యాంకి సభ్యుల కృషిని కొనియాడారు.

సభకు బ్యాంకి ప్రెసిడెంటు శ్రీ అడుసుమిల్లి రాజారావు అధ్యక్షత వహిస్తూ సభ్యుల సహకారాన్ని ప్రశంసించారు. ఉపాధ్యక్షులు శ్రీ పొన్నాడ వెంకటరత్నపతిరావు పాలకవర్గం నివేదిక సమర్పిస్తూ 1918 లో శ్రీ పరిపెల్ల విశ్వేశ్వర ప్రసాదరావు ఏడుగురు సభ్యులతో, ముగురు సిబ్బందితో, వందరూపాయల డిపాజిట్లతో దానిని ప్రారంభించినట్టు పేర్కొన్నారు.

ప్రస్తుతం 8.657 మంది సభ్యులు, 33 మంది సిబ్బంది రెండంతస్తుల స్వంత భవనంతోపాటు 32 లక్షల రూపాయల డిపాజిట్లు మొత్తాన్ని సంపాదించగలిగిన "గుడ్ విల్"ను పొందినదని, 29 లక్షల రూపాయల వరవతిని సభ్యులకందిస్తున్నదని ఆయన వివరించారు.

ఈ సందర్భంగా రు. 15 వేలతో ఏర్పాటుచేయబడిన సేఫ్టీలాకర్సుకు మునిసిపల్ కౌన్సిలు చైర్మన్ శ్రీ పోతుల వీరభద్రరావు ప్రారంభోత్సవం చేస్తూ పాలకవర్గం వారిని అభినందించారు.

బ్యాంకి డైరెక్టర్లుగా పదవీ విరమణ చేస్తున్న శ్రీయుతులు తోగా బుచ్చిరాజు, కాపు అప్పారావు. సత్తి గంగిరెడ్డి చిత్రపటాలనుదార్లరు ఎ.వి నాగేశ్వరరావు ఆవిష్కరించారు. వారిని బ్యాంకి అధ్యక్షులు శ్రీ రాజారావు సూతన వస్త్రాలతో సన్మానించారు. సెక్రటరీ శ్రీ శ్రీనివాసరావు సన్మానపత్రాన్ని సమర్పించారు.

శ్రీయుతులు సంకర కృష్ణస్వామి నాయుడు, మేడూరి సత్యనారాయణ, మంచిరాజు చంద్రశేఖరం, ప్రభృతులు పాలకవర్గం వారిని అభినందిస్తూ ప్రసంగించారు.

శ్రీ ఉప్పుబూరి సోమనాథం వందన సమర్పణంచేశారు.

ఏలేశ్వరం హరిజన సేవాసంఘం సమావేశం

పెదాపురం, మే 7— తూర్పుగోదావరి జిల్లా. ఏలేశ్వరం హరిజన సేవాసంఘం కార్యవర్గ సమావేశం వైస్-ప్రెసిడెంటు శ్రీ కొరమాటి ఏసోబు అధ్యక్షతన జరిగినది.

కేవలం వ్యవసాయం మీదనే జీవిస్తూ, ఎంతో కాలంగా అంజరు భూములను సాగు చేసికొంటున్న హరిజన వ్యవసాయ కూలీలకు, వారి ఆక్రమణలోని ఆయా అంజరు భూములకు పట్టాలను ఇప్పించవలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ మరొక తీర్మానాన్ని ఆమోదించారు.

శ్రీయుతులు ముప్పిడి రాజారావు, పులిదేవియల్, యార్లగడ్డ సత్యానందం, మూసూరి అప్పారావు ప్రసంగించారు.

హరిజన సేవా సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ జంజూరి సామ్యూల్ తొలుత స్వాగతం పలికారు సంయుక్త కార్యదర్శి శ్రీ కొల్లి ఇజ్రాయేల్ వందన సమర్పణం చేశారు.

ఆంధ్రప్రదేశ్ రోడ్డురవాణా కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన శ్రీ కమాలుద్దీన్ అహ్మద్

హుజూరాబాద్ జూనియర్ కాలేజి వార్షికోత్సవం

హుజూరాబాద్, మే 7— కరీంనగరం జిల్లా.హుజూరాబాద్‌లోని ప్రభుత్వ జూనియర్ కాలేజి ప్రథమ వార్షికోత్సవం మూడు రోజుల పాటు ప్రిన్సిపాల్ శ్రీ ఆర్.ఎ. దేశ్ ముఖ్ అధ్యక్షతన జరిగినది.

శ్రీ అమ్మంగి వేణుగోపాల్, శ్రీ శ్రీనివాసశర్మ అధ్యక్షతన నాటకం పోటీలను నిర్వహించారు. శ్రీ జి. పాపయ్య. శ్రీ జి. ఎన్. శంకరరావు అధ్యక్షతన క్రీడల పోటీలు, శ్రీ కృష్ణారావు, శ్రీ ఎస్. కైలాసపతి అధ్యక్షతన, వక్తృత్వం, వ్యాసరచన మొదలయిన సాహిత్య కార్యక్రమాలను నిర్వహించారు.

చివరి రోజున జరిగిన బహిరంగ సభకు వరంగల్లు పి. జి. సెంటరు స్పెషల్ ఆఫీసరు, ఉస్మానియా యూనివర్సిటీ సిండికేట్ సభ్యులు ప్రొఫెసర్ కె. వెంట్రామయ్య అధ్యక్షత వహించారు.

వృత్తి శాస్త్రోవన్యాసకులు శ్రీ జి. కిషన్ రావు అతిథులను ఆహ్వానించారు.

విద్యార్థి సంఘం కార్యవర్గం సభ్యులను అతిథులకు పరిచయం చేశారు.

విద్యార్థి సంఘం అధ్యక్షులు శ్రీ కుమార్, శ్రీ ఎ. సమ్మయ్య, శ్రీ కుమార్, శ్రీ కె. సుదర్శన్‌రెడ్డి నివేదికలను చదివారు.

మనోహర్ రాజ్ సక్సేనా

హైదరాబాదు, మే 7— బుడాపెస్ట్‌లో జరిగే ప్రపంచ మహాసభలో ఆంధ్రప్రదేశ్ ప్రతినిధిగా ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ వైస్, చైర్మన్ శ్రీ మనోహర్‌రాజ్ సాక్సేనా పాల్గొంటారు.

శ్రీ సక్సేనా ఈ నెల తొమ్మిదవ తేదీన న్యూఢిల్లీ నుంచి విమానంలో బుడాపెస్ట్‌కు వెడతారు.

పరీక్ష ఫీజు తగ్గింపు సమస్య

ఆందోళనకు తెలంగాణా జూనియర్ కాలేజి విద్యార్థుల నిర్ణయం

హైదరాబాద్, మే 7—జూనియర్ ఇంటర్ మీడియెట్ పరీక్ష ఫీజును 45 రూపాయల నుంచి 25 రూపాయలకు తగ్గించాలన్న తమ విజ్ఞప్తిని ప్రభుత్వం మన్నించకపోతే ధరణ, సత్యాగ్రహం, రిలే నిరాహార దీక్షతో సహా ప్రత్యక్ష కార్యావరణకు ఉపక్రమించనున్నట్టు తెలంగాణా జూనియరీ కాలేజి విద్యార్థుల సంఘం కార్యవర్గం నిన్న నిర్ణయించారు.

తెలంగాణా విద్యార్థి సంఘటన అధ్యక్షతలో ఏర్పాటైన ఈ సమావేశానికి తెలంగాణాలోని 50 జూనియర్ కళాశాలల విద్యార్థి ప్రతినిధులు హాజరైనారు.

పూర్తి అయిన నిలబడువరకు మాత్రమే ఎక్స్టర్నలు పరీక్షలలో ఇవ్వాలని కూడా ప్రభుత్వాన్ని కోరారు.

సోమవారం నుంచి తరగతులను బహిష్కరించాలన్న నిర్ణయాన్ని ఆమోదించారు.

24 న జరిగే ఉస్మానియా పి. యు. సి. పరీక్షలు

సప్లిమెంటరి అభ్యర్థుల విజ్ఞాపనకు తిరస్కృతి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మే 7— ఈనెల 24 వ తేదీన జరిగే పి. యు. సి. పరీక్షలకు హాజరు కావడానికి అవకాశం ఇవ్వాలంటూ పరీక్ష తప్పిన ఉస్మానియా పి. యు. సి. విద్యార్థులు చేసిన విజ్ఞప్తిని యూనివర్సిటీ త్రోసిపుచ్చింది.

విశ్వవిద్యాలయం అధికారులుపరిస్థితులను వివరిస్తూ ఒక ప్రకటన చేశారు.

విద్యార్థుల విజ్ఞప్తిని మన్నించినట్టయితే ఏర్పడగల చిక్కులను వివరించారు.

విద్యార్థులకు ఇంకా మార్కులు మెమొరాండా అందలేదని, అందకపోతే ఏ సబ్జెక్టులో తప్పినది తెలియదని, దరఖాస్తులు పెట్టుకొనడానికి పరీక్షలకు వ్యవధి స్వల్పమని, 1970 డిసెంబరులో తప్పిన విద్యార్థులే ఈ పరీక్షలకు హాజరైనట్టయితే వారి పేపర్లను దిద్దడానికి కూడా వ్యవధి చాలా తక్కువ వుంటుందని యూనివర్సిటీ అధికారులు పేర్కొన్నారు.

పరీక్షలకు హాజరుకాగోరే విద్యార్థుల సంఖ్య వేలలోనే వుంటుందని. ఒక పరీక్ష ఫలితాలను ప్రకటించడానికి రెండవ పరీక్ష ప్రారంభించడానికి కనీసం ఎనిమిది నుంచి పది వారాల వ్యవధి అవసరమని కూడా యూనివర్సిటీ ప్రకటించింది.

జాతీయ హాకీ పోటీలు

ఉత్తరప్రదేశ్ జట్టు సెమీ ఫైనల్స్ చేరిక

క్వార్టర్ ఫైనల్స్‌లో పంజాబ్ ఓటమి

బెంగుళూరు, మే 7—

ఇక్కడ ఫుట్‌బాల్ స్టేడియంలో జరుగుతున్న జాతీయ హాకీ పోటీలలో నిన్న పంజాబ్ జట్టు ఉత్తరప్రదేశ్‌ను ఓడించి సెమీ ఫైనల్స్‌లోకి ప్రవేశించింది.

ఇదివరకు పోటీలలో సంయుక్త విజేతలైన పంజాబ్ పట్టు నిన్న ఆట ప్రథమార్థంలో ఒక గోల్ చేసింది.

ఆట ప్రథమార్థం ఇంకా మూడు నిమిషాలు వున్న దనగా రైట్ బ్యాక్ వినోద్ కుమార్ బంతిని గోలుకీ తన్ని గోలు చేశారు.

రైల్వే జట్టు రెండవ క్వార్టర్ ఫైనల్స్ రేపు ఆడుతుంది.

హాకీలో దేశంలోని అగ్రశ్రేణి ఆటగాళ్ళు పంజాబ్ జట్టులో వున్నా అత్యంత వేగంగా ఆడిన ఉత్తర ప్రదేశ్ జట్టు ఉధృతిలో ఏ ప్రయత్నాన్నీ ఎదుర్కొనలేకపోయింది. ఉత్తర ప్రదేశ్ జట్టు ఆట చివరివరకు ఒక్క అవకాశం కూడా పంజాబ్‌కు ఇవ్వలేదు.

ఆట ప్రారంభమైన రెండవ నిమిషంలో పంజాబ్ జట్టు గోలుచేసి వుండవలసింది. ఈ పొరబాటు జరిగిన మరు నిముషానికి పంజాబ్ జట్టు మొదటి కార్నర్ షాట్‌కొట్టే సదవకాశాన్ని పొందింది. అయితే వినోద్ కుమార్ బంతిని గోలుకు ప్రక్కగా తన్నేడు.

పంజాబ్ జట్టు తీవ్రమైన వేగానికి జంకక ఉత్తరప్రదేశ్ జట్టు తొమ్మిదవ నిముషంలో గోలు చేయగలిగింది.

ఎన్నో ప్రయత్నాలు పైచేయ్యాల అనంతరం పంజాబ్ జట్టు 32వ నిమిషంలో గోలు చేయగలిగింది.

జాతీయ ఫుట్‌బాల్ పోటీలు

మద్రాసు, మే 7— ఇక్కడ జరుగుతున్న జాతీయ ఫుట్‌బాల్ పోటీల మొదటి లీగ్ సెమీఫైనల్స్ బెంగాల్, గోవాల మధ్య డ్రాగా అంతమైంది.

బర్మింగ్‌హామ్ క్రికెట్ మ్యాచ్

బర్మింగ్‌హామ్, మే 7— వార్‌విక్‌షైర్ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో ఆడు వికెట్ల నష్టానికి 328 పరుగులు చేసి డిక్లేర్ చేయగా పాకిస్తాన్ జట్టు నిన్న ఆట ముగిసేసరికి నాలు వికెట్ల నష్టానికి 240 పరుగులు చేసింది.

వానవల్ల ఆట మూడు గంటలసేపు ఆగిపోయింది.

పాకిస్తాన్ జట్టులోని అవదల్ అలీ రెండు గంటలలో సెంచరీ చేసి ఓపెనింగ్ బ్యాట్స్‌మన్ స్థానానికి పోటీ పడుతున్నాడు.

లండన్ రాయల్ కాలేజ్ ఆఫ్ ఫిజిషియన్స్‌లో ఫెల్లోగా ఎన్నుకోబడిన డాక్టర్ హరిశ్చంద్ర (ఉస్మానియా మెడికల్ కాలేజి ప్రిన్సిపాలు)

దేశంలో టెన్నిస్ అభివృద్ధికి శ్రీ రామనాథన్‌కృష్ణన్ సూచన

బొంబాయి, మే 7— క్రమబద్ధమైన పథకం ప్రకారం యువకులైన ఆటగాళ్ళను ఎన్నిక చేసుకొని శిక్షణ ఇవ్వాలని, ఆకస్మికంగా ఎవరూ టెన్నిస్ ఆటగాడు కాలేడని. అగ్రశ్రేణి ఆటగాడు కావడానికి ఎవరికైనా అయిదునుంచి పది సంవత్సరాలు పడుతుందని, ఈ వ్యవధిలో విపరీతమైన క్రమం, నిశితమైన శిక్షణ అవసరమని భారత డేవిస్ కప్ ఆటగాడు రామనాథన్ కృష్ణన్ అన్నారు.

సివిలిస్ డివిజన్ నిర్మించిన "కృషి" అనే చిత్రంలో ఆయన వ్యాఖ్యానిస్తూ అలా అన్నారు.

జీవిత పర్యంతమూ ఆహ్లాదకరంగా ఏనేందుకు



REMCO

మోడల్ RV 5317

3 బాండ్, 5 వాల్వులు. మెయిన్స్ ఆపరేటెడ్ అల్‌వేవ్ సెట్, పూర్తి ట్రాన్సిస్టరైజ్డ్. ఆకర్షణీయమైన వెనీర్ ఉడెన్ కాబినెట్, ఎల్లప్పుడూ మృదువైన శబ్దము కంట్రోలు చేయుటకు ఏర్పాటు. ఎక్స్‌టర్నల్ లౌడ్ స్పీకర్ మరియు రికార్డు ప్లేయర్ ఆటాచ్‌మెంటుతో ఎక్సైజు డ్యూటీతోసహా ధర రు. 300-00

(స్థానిక పన్నులు అదనం)

Toshiba REMCO

మోడల్ RT 828



డీలక్స్ 2 బ్యాండ్స్, 8 ట్రాన్సిస్టర్లు, 1 డయోడ్, SW సెలక్షనుకు అల్ వేవ్ పోర్టబుల్ మైక్రోట్యూనింగ్ డిలైస్, మంచి ధ్వనికి 9 సెం. మీ. స్పీకర్, లేటెస్ట్ ప్రింటెడ్ సర్క్యూట్ చిక్కులు కలగనీయకుండా చక్కని ఏర్పాట్లు. ఎక్సైజు డ్యూటీతో సహా ధర రు. 175-00

(స్థానిక పన్నులు అదనం)

creating new dimensions in sound

RADIO & ELECTRICALS MANUFACTURING CO. LTD. MYSORE ROAD, BANGALORE

Sista's RR-9

సోల్ సెల్లింగ్ ఏజంట్లు : మైసూరు సేల్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్,

'హరి నివాస్', 36, కన్నింగ్‌హాం రోడ్, బెంగుళూరు-1B ఫోన్ : 28175, 28176

బ్రాంచి : 35-37, తంబుచెట్టి వీధి, మద్రాసు-1. టెలిఫోన్ : 23692

చిత్తూరు, నెల్లూరు జిల్లాలకు మెయిన్ డీలరు : పైలట్ రేడియో హౌస్, 239, నేతాజీరోడ్, తిరుపతి.

సబ్ డీలర్లు : తెనాలి – అప్పర ఏజెన్సీస్, బోస్‌రోడ్. * రేపల్లె – అమరా సుబ్బారావు. * చీరాల – అమీన్ ట్రేడర్స్, స్టేషన్ రోడ్. * విజయవాడ – అసోసియేటెడ్ కమర్షియల్ కార్పొరేషన్, గాంధీనగర్; జె. కె. ఎలక్ట్రానిక్స్, బ్రకాశం రోడ్. * ధర్మవరం – ఏషియానా ఎలక్ట్రానిక్స్, కోర్టురోడ్, అనంతపురం జిల్లా. * కర్నూలు – బాలాజీ ఏజెన్సీస్, 19, శ్రీ వెంకటాచలపతి షాపింగ్ ఏరియా. * ఖమ్మం – భార్గవీ ఎలక్ట్రికల్స్. * కడప – టి.కె.ఎలక్ట్రానిక్స్. * బాపట్ల – గుప్తా రేడియోహౌస్. * ఆదోని – జనరల్ ఇంజనీరింగ్ కం., ఆలూరు రోడ్. * హైద్రాబాద్ – కృష్ణా ఎంటర్‌ప్రైజెస్, ప్యాలెస్ హోటల్ బిల్డింగ్సు, 5-4-455 సెషన్‌రోడ్. * కరీంనగర్ – కె. కొండయ్య అండ్ కం., బస్టాండ్ రోడ్. * గుంటూరు – మోహన్ రేడియోసెంటర్, పట్టాభి బజారు; * కనిగిరి – మురళి ఏజెన్సీస్. * విజయనగరం – నేషనల్ ఎలక్ట్రానిక్స్, అమంచివారి స్ట్రీట్. * ఏలూరు – దేశాయి రాజా. * తాడేపల్లిగూడెం – నవయుగ ట్రేడర్సు, విజయాటాకీస్ సెం

17వ అఖిలభారత చేనేత వారోత్సవములు

విజయవాడ _ గాంధీనగరం _ జింఖానా క్లబ్ ఆవరణలో

2-5-71 నుంచి 13-5-71 వరకు

8-5-71 శనివారం

రాత్రి : గం॥ 7-00 నుండి గం॥ 11-00 ల వరకు

శ్రీ చిట్టా బాలవర్ప్రసాద్ & పార్టీ, విజయవాడ వారిచే "లలితసంగీతం"

కుమారి గిడ్డం వేంకట శివలక్ష్మి, బి.యస్.సి. & సిస్టర్సు, విజయవాడ వారిచే "భరతనాట్యం"

ASP-TIL-39-IEL

రోజంతా బట్టలను ఉతకడానికి నిరాలా సబ్బులో ఒకే ఒక చిన్న ముక్క చాలు. బట్టలను వరిశుభ్రంచేసే శక్తిని అత్యధికంగా అది కలిగివుండడమే దీనికి కారణం. తెల్లబట్టలను దగధగ మెరిసేటట్లు, రంగుబట్టలను ప్రకాశవంతంగాను చేయగలదు. అది సున్నితమైన సిల్కు, సింథెటిక్ వస్త్రాలతో సహా అన్ని రకాల బట్టలను దీనితో ఉతుక్కోండి.

తుంగభద్ర ఇండస్ట్రీస్ లిమిటెడ్, కర్నూలు

మేనేజరు కావాలి!

మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ త్వరలో ప్రారంభించనున్న గుంటూరు శాఖకు మేనేజరు కావాలి. మంచి చూపు, చురుకుతనం, చాకచక్యం, కార్యదక్షత గలిగి చూపరుడైన మెరికలాంటి యువకుడు అయివుండాలి. వయస్సు 30-35 సంవత్సరాల మధ్య మంచి కుటుంబానికి చెందినవాడు, విద్యావంతుడు అయివుండాలి. కొంత పూర్వానుభవం వుంటే మంచిది. అజమాయిషీ చేసే మెలకువ, నేతృత్వానికి కావలసిన అడకువా వుండాలి. తెలుగు మాతృభాష అయివుండాలి.

ఇటీవల తీసిన ఫొటోగ్రాఫుతోసహా వయస్సు, విద్యాస్థాయి, అనుభవం, ఆమోదించగల కనీస జీతం, పనిలో చేరగలిగే సమయం మున్నగు వివరాలతో వెంటనే ఇంగ్లీషులో దరఖాస్తు పెట్టండి.

మార్గదర్శి
చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్
అబిడ్ సెంటర్, హైదరాబాద్-1.

Kiron

అత్యద్భుతమని అందరిచే కొనియాడబడుచున్న
ఆసియాలోకెల్లా బ్రహ్మాండమైనది

గ్రేట్ ఓరియంటల్ సర్కస్

ఏలూరు, సుబ్బమ్మ
హైస్కూలు గ్రౌండువద్ద

ఆటల వేళలు
సా॥ గం 6-30; రా॥ గం.10లకు
ప్రతి ఆదివారం మ్యాటినీ
మ॥ 3 గం.లకు

తప్పక చూడండి. మీ రిదివరకెన్నడూ ఏ సర్కసులోను చూడనటువంటి ప్రదర్శనలు

మాతదుపరి క్యాంపు
విజయనగరం

S UVARNA

తంతి తపాలా శాఖ

అమ్మంమెట్టువద్ద హెచ్.పి.టి.& పి.యం. క్వార్టర్లు నిర్మాణపు పనికి పెండ్ల తీసుకొనుటకు మరియు తెరచుటకు తేదీ 27-4-71 నుంచి 20-5-71 తేదీ వరకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సివిల్ డివిజన్ (పి. & టి.) 3-4 847 బరకత్‌పురా, హైద్రాబాద్-27 వారిచే పొడిగించబడినది. టెండర్లు 20-5-71 తేదీ మధ్యాహ్నం గం. 3.00ల వరకు తీసుకోబడి, అదేరోజు మధ్యాహ్నం గం. 3 30 లకు తెరువబడును. ఎస్టిమేటు విలువ రు. 2,70,654/-. ఎర్నెస్టు మనీ డిపాజిట్ రు. 6,766/-. ఇతర వివరములకు 5-5-71 తేదీ ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడవచ్చును.

davp - 710(98)/71

ఆంధ్రప్రదేశ్ లలితకళా అకాడమీ

కళాభవన్, సైఫాబాద్,
హైద్రాబాద్

భారతదేశంలో ప్రసిద్ధి చెందిన ఆర్టుస్కూలేక ఇనిస్టిట్యూషన్‌లో హయ్యర్ ట్రైనింగ్/స్టడీస్‌కు వెళ్ళుటకు ఉత్సాహంకల ఆర్టిస్టులు/ఆర్టు స్టూడెంటులకు విద్యా సంవత్సరపు ప్రారంభము నుండి అనగా జూన్/జులై 1971 నుంచి అకాడమీచే నిర్ణయించబడు కాలపరిమితి వరకు నెలకు 200/- స్కాలర్‌షిప్‌లు యిచ్చుటకు ఆంధ్రప్రదేశ్ లలితకళా అకాడమీ సంకల్పించినది.

దిగువ అర్హతలుగల వ్యక్తుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. 1-6-71 తేదీనాటికి అభ్యర్థి 25 సంవత్సరములలోపు వయసు కలిగివుండాలి.
2. ఏదైనా గవర్నమెంటు ఆర్ట్ స్కూలు/కాలేజీ లేక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే గుర్తించబడిన స్కూలునుండి పెయింటింగ్ లేక స్క్లప్చర్‌లో డిప్లొమా కలిగివుండాలి. లేక సెలక్షను కమిటీచే ఆమోదింపబడే సమాన అర్హత.
3. అభ్యర్థులు ఆంధ్రప్రదేశ్‌లో నివాసితులై వుండాలి.

నిర్ణీత ఫారములోవున్న దరఖాస్తు కొరకు అభ్యర్థన పత్రము (స్వంత చిరునామా కల్గిన స్టాంపువేసిన కవరుతో) ఆసరరీ సెక్రటరీకి 25-5-1971 తేదీనాటికి లేదా అంతకుముందు చేరునట్లు పంపి అకాడమీ ఆఫీసునుండి పొందవచ్చును. ఇంటర్వ్యూకు పిలవబడే అభ్యర్థులు తమ స్వంత ఖర్చులతోనే హాజరు కావాలి.

KUCHI

విపణివీథి

బులియన్ మార్కెట్

విజయవాడ, మే 7—

పండి 1 కిలోగ్రాము	675-00
10 గ్రాములు	5.80
కొబ్బరి కాయలు (1000)	
విజయవాడలో	440-00
పాలకొల్లులో	400-00
అమలాపురంలో (దిన్నవి)	400-00

మద్రాసు మార్కెట్టు

(ఓపెనింగ్)

మద్రాసు, మే 7—

వేరుశనగపప్పు	145-00
వేరుశనగనూనె	390-00
వేరుశనగపిండి	36-00
ఆముదం నూనె	315-00

లాటీ బిటరరీ సిండికేట్ (రిజిష్టర్డ్)
విరంచిలాబు- కృష్ణాజిల్లా, A. P.
మా సాహిత్య పోటీ-1లో పోటీచేసి, మీ సాహిత్య విజ్ఞానాన్ని పరీక్షించుకొని రు 30,000 గెలుచుకండి. మా పోటీదార్లయిన యస్.జి.పార్థసారథి, మరికొన్ని అనివార్య కారణములవలన మా సాహిత్య పోటీ-1 ముగింపు తేదీ 22-5-71కి పొడిగించవలసి వచ్చినది. పూర్తి వివరములకు 19-5-71వ తేదీ ఆంధ్రప్రభ పీడ్లీ చూడండి. లేక స్వంత చిరునామా కల్గిన కవరు పంపండి.





ఛాయ: వి.వి.ఆర్.చౌదరి • కళ: శ్రీనివాసరావు • నవయుగ విడుదల • సౌత్ డిస్ట్రిబ్యూటర్స్: అనిత్ ప్రభాస్ ఎంటర్‌ప్రైజెస్

పట్టుకుంటే చస్తే పట్టుకుంటే చస్తే పట్టుకుంటే చస్తే

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2, Editor: Narla Venkateswara Rao.